
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com


BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 129 | గురువారం 28, డిసెంబర్ 2023 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



# నాడు గడీల్లో పాలన నేడు ప్రజల చెంతకు

వివరాలు 2లో..

- ప్రభుత్వమే ప్రజల వద్దకు నడిచి వెళ్తుంది..
- అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు
- ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలన
- అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు
- ఆరు గ్యారంటీలకు ఒకే దరఖాస్తు
- నిస్సహాయులకు సాయం అందించడమే తమ లక్ష్యం
- సీఎం రేవంత్ రెడ్డి

'ప్రజాపాలన' దరఖాస్తులు విడుదలయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు కలిసి బుధవారం మధ్యాహ్నం సచివాలయంలో ప్రజాపాలన దరఖాస్తులను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన లోగోను ఆవిష్కరించారు. ఇవి రేపటి నుంచి అందుబాటులో ఉంటాయి. ఆరు పథకాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తారు. దరఖాస్తుల విడుదల కార్యక్రమం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.



## దరఖాస్తు ఫామ్‌ను ఇలా ఇవ్వండి..: ప్రజలకు మంత్రి సీతక్క సూచన

2లో..



జనవరి 6వ తేదీ వరకు జరగనున్న ప్రజాపాలన సందర్భంగా ఆశావహులు ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో పాటు ఒక ఫొటోను జతపరిచి దరఖాస్తు ఫామ్‌ను స్థానిక అధికారులకు అందజేయాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రజాపాలనపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికారులతో ఆమె బుధవారం సమావేశమయ్యారు.



వివరాలు 2లో..

## అధైర్యపడొద్దు.. ఏ కష్టమొచ్చినా గంటలో మీ ముందుంటా

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

# షర్మిల అంటే మాకు గౌరవం

ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరే అంశంపై కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ,మల్లికార్జున ఖర్గే నిర్ణయం తీసుకుంటారని ఏబీఎన్‌తో ఏపీ కాంగ్రెస్ ఇన్ ఛార్జి మాణిక్యం ఠాకూర్ అన్నారు. "వైఎస్ఆర్ బిడ్డగా షర్మిల అంటే మాకు గౌరవం ఉంది. షర్మిలకు ఎటువంటి బాధ్యతలు ఇచ్చేదీ



అధ్యక్షుడు ఖర్గేనే నిర్ణయం తీసుకుంటారు." అని మాణిక్యం ఠాకూర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోకి త్వరలో షర్మిల?. కాంగ్రెస్ పార్టీలోకి షర్మిల రాకను ఏపీ కాంగ్రెస్ నేతలు స్వాగతిస్తున్నారు. పార్టీ బలోపేతం కోసం ఎవరు వచ్చినా స్వాగతిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

## రాహుల్ గాంధీ మరో యాత్ర..'భారత్ న్యాయ యాత్ర'



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బీజేపీకీ వ్యతిరేకంగా దేశ ప్రజలను ఏకం చేసేందుకు కొద్ది నెలల క్రితం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర' చేపట్టిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన మరోసారి యాత్రకు సిద్ధమయ్యారు. ఈ సారి దేశంలోని తూర్పు నుంచి పశ్చిమ ప్రాంతం వరకు 'భారత్ న్యాయ యాత్ర' చేపట్టనున్నట్లు కాంగ్రెస్ బుధవారం ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి 14 నుంచి మార్చి 20వ తేదీ వరకు ఈ యాత్ర నిర్వహించనున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మీడియాకు వెల్లడించారు. మణిపుర్ నుంచి ముంబయి వరకు మొత్తం 6,200 కి.మీ మేర దీనిని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ యాత్రలో మహిళలు, యువత, బలహీనవర్గాల ప్రజలతో ఆయన ముచ్చటించను న్నట్లు పేర్కొన్నారు.



వివరాలు 2లో..

## ప్రజాపాలన విజయవంతం చేయాలి..

మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం




## అమెరికాలో రోడ్డు ప్రమాదం..

ఐదుగురు తెలుగు వారు మృతి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అమలాపురం ప్రాంతానికి చెందిన ఐదుగురు వ్యక్తులు మృతి చెందారు. ఈ ఐదుగురు ఒకే కుటుంబానికి చెందిన వారని అమెరికా పోలీసులు తేల్చారు. టెక్సాస్ హైవేలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈ ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతులను ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ బంధువులుగా గుర్తించారు. పొన్నాడ నాగేశ్వర్ రావు, భార్య సీతామహాలక్ష్మి, కుమార్తె నవీన గంగ, మనుమడు, మనుమరాలు మృతి చెందారు. పొన్నాడ నాగేశ్వర్ రావు అల్లుడు లోకేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. నాగేశ్వర్ రావు పొన్నాడ సతీష్ చిన్నాన్న అని తెలిసింది.



## త్వరలోనే కొత్త రేషన్ కార్డులు అందజేస్తాం

వివరాలు 2లో..

- ప్రభుత్వం పూర్తిగా పారదర్శక పాలన అందిస్తుంది
- ఎవరికి ఇబ్బంది లేకుండా దరఖాస్తులు స్వీకరించాలి
- ఒక్క దరఖాస్తును కూడా అధికారులు తిరస్కరించొద్దు
- ప్రభుత్వమే తుది నిర్ణయం తీసుకుంటుంది

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## ముగిసిన సింగరేణి ఎన్నికల పోలింగ్..

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల పోలింగ్ బుధవారం సాయంత్రం ముగిసింది. ఈ ఎన్నికలు రెండేళ్లుగా వాయిదా పడుతూ వస్తున్నాయి. హైకోర్టు జోక్యంతో ఈ రోజు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగింది. దాదాపు నలభై వేల మంది 84 పోలింగ్ కేంద్రాలలో, 168 బ్యాలెట్ బాక్సులలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల్లో పదమూడు కార్మిక సంఘాలు బరిలో నిలిచాయి.

# దరఖాస్తు ఫామ్‌ను ఇలా ఇవ్వండి..: ప్రజలకు మంత్రి సీతక్క సూచన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రేపటి నుంచి జనవరి 6వ తేదీ వరకు జరగనున్న ప్రజాపాలన సందర్భంగా ఆశావహులు ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో పాటు ఒక ఫొటోను జతపరిచి దరఖాస్తు ఫామ్‌ను స్థానిక అధికారులకు అందజేయాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రజాపాలనపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికారులతో ఆమె బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే ప్రజాపాలన కార్యక్రమానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు ఇబ్బంది లేకుండా గ్రామాల్లో వాటిని తీసుకోవాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రభుత్వ పథకాలను విజయవంతం చేయాలని వ్యాఖ్యానించారు. ఆదిలాబాద్ జిల్లాలో పోడు భూములను సాగు చేస్తున్న రైతులకు పట్టాలు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# త్వరలోనే కొత్త రేషన్ కార్డులు అందజేస్తాం

### ప్రభుత్వం పూర్తిగా పారదర్శక పాలన అందిస్తుంది
### ఎవరికి ఇబ్బంది లేకుండా దరఖాస్తులు స్వీకరించాలి
### ఒక్క దరఖాస్తును కూడా అధికారులు తిరస్కరించొద్దు
### ప్రభుత్వమే తుది నిర్ణయం తీసుకుంటుంది
### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

తమ ప్రభుత్వం పూర్తిగా పారదర్శక పాలన అందిస్తుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్‌లో ప్రజాపాలన గ్రామసభల నిర్వహణపై జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి నుంచి వచ్చే నెల 6 వరకు నిర్వహించే గ్రామ సభల్లో పారదర్శకంగా, ఎవరికి ఇబ్బంది లేకుండా దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు.వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పారు. అధికారులు 24 గంటలు అధికారులకు అందుబాటులో ఉండాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మేడిగడ్డ బ్యారేజ్ కుంగి పోయిందని, దీనిని పరిశీలించేందుకు ఈ నెల 29న తాను పరిశీలనకు వెళ్తున్నానని అన్నారు. ఇప్పుడు వచ్చే దరఖాస్తుల ఆధారంగా కొత్త రేషన్ కార్డులు త్వరలో అందిస్తామన్నారు. మరో మంత్రి దుద్దిళ్ల శ్రధర్ బాబు మాట్లాడుతూ తామిచ్చి అభయ హస్తం హామీలో రెండింటిని ఇప్పటికే అమలు చేశామని, మిగతావి అమలు చేసేందుకే ప్రజా పాలనలో దరఖాస్తులు తీసుకుంటున్నామని చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో స్వీకరించే ఒక్క దరఖాస్తును కూడా అధికారులు తిరస్కరించరాదని, వాటిపై ప్రభుత్వమే తుది నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు.

# అధైర్యపడొద్దు.. ఏ కష్టమొచ్చినా గంటలో మీ ముందుంటా

### మెదక్‌లో బీఆర్ఎస్ ఓటమి చెందడం దురదృష్టం : హరీశ్ రావు

**మెదక్, అక్షిత ప్రతినిధి :**

మెదక్‌లో బీఆర్ఎస్ ఓటమి చెందడం దురదృష్టరమని, తక్కువ మెజార్టీతోనే మెదక్‌లో ఓడిపోయామని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు( అన్నారు. మెదక్ పట్టణంలోని వైస్రాయ్ గార్డెన్స్‌లో మెదక్, హవేలీ ఘనపూర్ మండలాల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మంత్రి మాట్లాడారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఆరు స్థానాలు గెలిచాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో నేను వచ్చి పనిచేసి గెలిపిస్తానని హామీనిచ్చారు. ఎన్నికల్లో కష్టపడి పనిచేశారు. కృతజ్ఞతలు చెప్పాలనే సమావేశం ఏర్పాటు చేశామన్నారు. బీఆర్ఎస్ 20 గంటల కరెంట్ ఇచ్చిందని అసెంబ్లీలో కాంగ్రెస్ వాళ్లే చెప్పారు.హైదరాబాద్‌కు గోదావరి నీళ్లు తెచ్చి మెదక్ జిల్లాకు సింగూరు జలాలు ఇచ్చామన్నారు. ఎప్పుడైనా కాంగ్రెసోళ్లు చెక్ డ్యామ్‌లు కట్టారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కాళేశ్వరం, కొండపోచమ్మల ద్వారా సాగునీరు ఇచ్చిందన్నారు. కేసీఆర్ అంటే నమ్మకం..బీఆర్ఎస్ అంటే విశ్వాసం . కరోనా వచ్చినా రైతులకు రైతుబంధు వేశామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఏ ప్రభుత్వ పథకం ఆగలేదన్నారు. రైతు బీమా దండగ అని అసెంబ్లీలో కాంగ్రెసోళ్లు మాట్లాడటం సిగ్గుచేటన్నారు.కాంగ్రెసోళ్లు అసెంబ్లీలో అన్నీ జుటా మాటలు మాట్లాడారని మండిపడ్డారు. తెలంగాణ కోసం నేను మెదక్ జైల్లో మూడు రోజులున్న. తెలంగాణతో బీఆర్ఎస్ ది పేగుబంధమని పేర్కొన్నారు. కాంగ్రెసోళ్లు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా ఏందో చూపిద్దాం. మెదక్ ఎంపీ గెలవడం పక్కా ఎవరు అధైర్య పడద్దు..భవిష్యత్ మనదేనన్నారు. సోషల్ మీడియాలో ఫేక్ వార్తలతో బీఆర్ఎస్ పై ద్రుష్పచారం చేస్తున్నారు. మీకు ఏ కష్టమొచ్చినా గంటలో మీ ముందుంటా. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజా క్షేత్రంలో కొట్లాడుదామన్నారు.

# ప్రజాపాలన విజయవంతం చేయాలి..

### మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

జిల్లాలోని హుస్నాబాద్‌లో ప్రజా పాలనపై నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. 28 నుంచి జనవరి 6 వరకు జరిగే ప్రజా పాలన విజయవంతం చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రతీ కుటుంబానికి అందేలా దరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే అందిస్తుందని చెప్పారు. అప్పులపై స్వేద పత్రం విడుదల చేసిన బీఆర్ఎస్ నాయకులు, ముందు కల్వకుంట్ల కుటుంబ ఆస్తులపై సౌధ పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్ దారులకు ప్రతీ నెల ఒకటవ తేదీ నుండి ఐదో తేదీలోపు జీతాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోబోతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# నాడు గడీల్లో పాలన.. నేడు ప్రజల చెంతకు

### ప్రభుత్వమే ప్రజల వద్దకు నడిచి వెళ్తుంది..
### అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు
### ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలన
### అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు
### ఆరు గ్యారంటీలకు ఒకే దరఖాస్తు
### నిస్సహాయులకు సాయం అందించడమే తమ లక్ష్యం
### సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

'ప్రజాపాలన' దరఖాస్తులు విడుదలయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు కలిసి బుధవారం మధ్యాహ్నం సచివాలయంలో ప్రజాపాలన దరఖాస్తులను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన లోగోను ఆవిష్కరించారు. ఇవి రేపటి నుంచి అందుబాటులో ఉంటాయి. ఆరు పథకాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తారు. దరఖాస్తుల విడుదల కార్యక్రమం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. నిస్సహాయులకు సాయం అందించడమే తమ లక్ష్యమని, ప్రజలను ప్రభుత్వం వద్దకు రప్పించడం కాదని ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని తీసుకు వెళ _న్నామన్నారు. ఎన్నికల సమయంలో తాము ఆరు గ్యారెంటీల హామీ ఇచ్చామని, డిసెంబర్ 7వ తేదీన తమ ప్రభుత్వం ఏర్పాటయిందని జనవరి 7వ తేదీ లోపు సమస్యల పరిష్కారం దిశగా అడుగు వేస్తున్నామన్నారు. రేపటి నుంచి గ్రామ, వార్డు సభలు ఉంటాయన్నారు. ఈ సభల ద్వారా ఆరు గ్యారెంటీల లబ్ధిదారుల ఎంపిక చేస్తామని వెల్లడించారు. ఆరు గ్యారెంటీలను అర్హులైన వారికి ఇస్తామన్నారు. రేపటి నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కోసం సభలు నిర్వహిస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. గత పదేళ్లుగా ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో లేదని, ఇప్పుడు ప్రభుత్వం.. అధికారులు ప్రజలకు చేరువై సమస్యలు పరిష్కరిస్తారన్నారు. ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు కూడా పరిష్కారం చూపిస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. మారుమూల పల్లెలలకు కూడా సంక్షేమ పథకాలు అందాలన్నారు. అర్హులు ఎవరూ కూడా ఎవరి కోసం ఎదురు చూడవద్దని ఎవరి వద్దకు వెళ్లవద్దని.. ప్రభుత్వమే వారి వద్దకు వస్తుందన్నారు. ప్రజాపాలనకు సంబంధించి ప్రతి మండలంలో రెండు గ్రూపులు ఏర్పాటు చేస్తామని, ఓ గ్రూప్‌కు ఎండీవో, మరో గ్రూప్‌కు ఎంఆర్వో బాధ్యత వహిస్తారన్నారు. అయితే ఈ పది రోజులు కేవలం స్పెషల్ డ్రైవ్ మాత్రమేనని.. తర్వాత కూడా అర్హులకు పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జనవరి 7వ తేదీ లోపు లబ్ధిదారుల వివరాలు సేకరించే పని చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుతో ప్రభుత్వానికి అన్ని వివరాలు అందుతాయన్నారు. ఎన్ని రోజుల్లో వీటిని పరిష్కరిస్తామనేది చూస్తామన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తామని తెలిపారు. ఒకవేళ దరఖాస్తులో ఏదైనా సమస్య ఉంటే దరఖాస్తుదారుకు చెబుతామన్నారు

# తెలంగాణ ఇప్పుడే వచ్చిందనుకొని బడ్జెట్‌ను తయారు చేయాలి: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని.. సవాళ్లు.. లక్ష్యాలపై ప్రజలకు వాస్తవాలను చెబుతామని%ూ% తెలంగాణ ఇప్పుడే వచ్చిందనుకొని బడ్జెట్‌ను తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆర్థిక శాఖపై సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%ూ% 2024-25 వార్షిక బడ్జెట్ వాస్తవికతను ప్రతిబింబించాలని అధికారులకు సూచించారు. ప్రజాశ్రేయస్సు లక్ష్యంగా బడ్జెట్‌పై కసరత్తు జరగాలన్నారు. హామీల అమలుకు వ్యయ అంచనాలు పక్కాగా ఉండాలని.. ప్రజలకు అర్థమయ్యే విధంగా బడ్జెట్ రూపకల్పన జరగాలన్నారు. ఆదాయ, వ్యయాలకు సంబంధించి ఎలాంటి దాపరికం ఉండవద్దని అధికారులకు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్రానికి పేరు వస్తుందనే భేషజాలు మనకు అవసరం లేదన్నారు. కొత్త వాహనాలు అవసరం లేదని%ూ% ఉన్న వాహనాలను ఉపయోగించుకోవాలన్నారు.

# రిజిస్ట్రేషన్ శాఖ వనరుల పెంపుదలపై దృష్టి సారించాలి..పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రిజిస్ట్రేషన్ శాఖ వనరుల పెంపుదలపై దృష్టి సారించాలని, లీకేజీల నివారణకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సమానమైన పని పంపిణీ జరిగేలా విభాగాన్ని క్రమపద్ధతిలో పునర్వ్యవస్థీకరించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.మంత్రి సచివాలయంలో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో సమావేశమై పనితీరును సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా త్వరితగతిన, పారదర్శకంగా నాణ్యమైన రిజిస్ట్రేషన్ సేవలను అందించాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణాన్ని ప్రాధాన్యతా ప్రాతిపదికన చేపడతామని తెలిపారు.ంవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, అదనపు ఐజీ వెంకట్ రాజేష్, జాయింట్ ఐజీ శ్రీనివాసులు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల డిప్యూటీ ఐజీలు, జిల్లా రిజిస్ట్రార్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి..

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటివిద్యానాథ్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో భాగంగా నేడు ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరిస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడిసెంబర్ 28వ తేదీ నుండి జనవరి 6వతేదీవరకుప్రతిగ్రామాలలో,మండలలో,మున్సిపాలిటీ, పరిధిలో ప్రజా పాలన,ప్రారంభంకాబోతుంది.ప్రారంభం అవుతున్న ప్రజ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ప్రభుత్వ పథకాలనుఅందుకోవాలనిసూచించారు.కావున ప్రతి ఒక్క అర్హులు మీ యొక్కగ్రామాలలో,మండలల్లో,మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న ప్రజా పాలన కేంద్రం కి వెళ్లి మీకు కావాల్సిన పథకాలను ఫారం లు నింపి అక్కడ ఉన్న అధికారికి ఇవ్వగలరు అని అన్నారు.ప్రజలకు ఏదైనా సందేశలు ఉంటే ప్రభుత్వనికి ప్రజలకు అనుసంధానం గా వరదిలాగా పనిచేయడానికి అక్కడ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీకు అందుబాటులో ఉంటారు అని తెలియజేశారు అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, శ్రేణులకు,అభిమానులకు ప్రజ పాలనలో కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు సహాయ పడాలని సూచించారు .ప్రజలకు ఇబ్బంది కలుగకుండావృదులకు,వికలాంగులకు,మహిళలకు,పురుష




లకు, ప్రత్యేక లైన్ లు కేటాయించడం జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలల్లో రెండు పథకాలు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు,చేయూత కింద రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షల బీమా ఇప్పటికే అమలు చెయ్యడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపే మిగతా 4 పథకాలకు సంబంధించిన అప్లికేషనులను ప్రారంభిస్తుంది.ప్రజల కోసం ప్రజల కష్టం తీర్చడానికి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# భారతీయ పరిమళం విశ్వవ్యాప్తం



కొవిడ్ మహమ్మారి మానవాళికి ఎన్నో పాఠాలు నేర్పింది. కరోనా నేర్పిన గుణపాఠం ప్రజల్లో చాలా మార్పులు తీసుకువచ్చింది. ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగింది. ప్రజలు సేంద్రియ ఉత్పత్తులను వాడేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. సేంద్రియ విధానంలో సాగైన పూలతో సహజసిద్ధంగా తయారయ్యే సుగంధ పరిమళాలకు కూడా గిరాకీ పెరగడంతో 'ది ఫెర్ఫ్యూమ్ సిటీ ఆఫ్ ఇండియా'గా పేరొందిన కనౌజ్ వెలుగొందుతున్నది.గతంలో కళ తప్పిన మన దేశంలోని అత్తరు పరిశ్రమ ప్రస్తుతం కళకళలాడుతున్నది. కొవిడ్ తర్వాత మారిన ప్రజల అలవాట్ల కారణంగా ఇప్పుడిప్పుడే ఆ పరిశ్రమ పుంజుకుంటున్నది. మహమ్మారి కారణంగా ఉపాధి కోల్పోయిన యువత ఈ పరిశ్రమకు ఊపిరులూదారు. తద్వారా శతాబ్దాల నాటి కళను బతికించడమే కాకుండా అనేకమంది ఉపాధికి మార్గం సుగమం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్టార్టప్‌ల సంస్కృతి అత్తరు పరిశ్రమకు పాకింది. తద్వారా బూండ్ ఫ్రాగ్రెన్సెస్, కస్తూర్, నాసో ప్రొఫ్యూ మి తదితర స్టార్టప్‌లు పురుడుపోసుకున్నాయి. ఈ స్టార్టప్‌లలో అత్యధికం మహిళా పారిశ్రామికవేత్తల ఆధ్వర్యంలో నడుస్తున్నవే.

మన దేశంలో సుగంధ పరిమళాలు, రుచికి సంబంధించిన పరిశ్రమల ద్వారా ఏటా జరుగుతున్న వ్యాపారం సుమారు రూ.10 వేల కోట్లపైనే. అత్తరు, సువాసనలు, సుగంధ పరిమళాలల్లో వినియోగించే నూనెల వాటా ఇందులో సగంపైనే ఉంటుంది. ఈ రంగంలో ప్రపంచ మార్కెట్‌లో భారత్ వాటా సుమారు 10 శాతం. రానున్న ఐదేండ్లలో అత్తరు పరిశ్రమ మరింత వృద్ధిని సాధిస్తుందని మార్కెట్ రిసెర్చ్ సంస్థ టెక్నావియో అంచనా వేసింది. టెక్నావియో ప్రకారం.. ఏటా 15 శాతం వృద్ధి నమోదయ్యే అవకాశం ఉన్నది.ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కనౌజ్ నగరం సహజ సిద్ధమైన సుగంధ పరిమళాల పరిశ్రమకు ప్రసిద్ధి. శతాబ్దాల కిందటే కనౌజ్‌లోని వేల కుటుంబాలు అత్తరు తయారీలో నైపుణ్యం సాధించారు. డెగ్-భక్పా అనే ప్రాచీన పద్ధతిలో తయారుచేసే అత్తరుకు ప్రపంచవ్యాప్తంగా మంచి ఆదరణ ఉన్నది. మొఘలుల కాలంలో అత్తరు తయారీ ప్రారంభమైందని, అప్పటినుంచే కనౌ జ్ అత్తరు పరిశ్రమకు ప్రసిద్ధి గాంచిందని పలువురు నిపుణులు చెప్తుంటారు. అయితే కొంతమంది చరిత్రకారులు ఈ వాదనను ఖండిస్తున్నారు. మొఘలులు మన దేశానికి రాకముందు నుంచే అత్తరు పరిశ్రమ మన దేశంలో ఉన్నదని చరిత్రకారులు అంటున్నారు. సింధూ లోయలో జరిపిన తవ్వకాల్లో సుగంధ పరిమళాలకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించడం వారి వాదనకు బలం చేకూరుస్తున్నది.1980ల్లో తీసుకొచ్చిన సంస్కరణల ధాటికి దేశంలోని అత్తరు పరిశ్రమ కుదేలైంది. పశ్చిమ దేశాల నుంచి చౌకైన అత్తరు రాకతో చాలా పరిశ్రమలు మూతపడ్డా యి. 1990ల్లో కనౌజ్ పరిసర ప్రాంతాల్లో సుమారు 700 పరిశ్రమలుండేవి. 2000ల నాటికి ఆ సంఖ్య 150-200కు పడిపోయింది. చౌకైన సింథటిక్, ఆల్కహాల్ ఆధారిత సుగంధ పరిమళాల కారణంగా అక్కడి పరిశ్రమలు పోటీలో వెనుకబడ్డాయి. అతి ఖరీదైన శాండల్‌వుడ్ (చందనం) నూనెలను వినియోగించడం వల్ల స్వదేశీ అత్తరు ధరలు భారీగా ఉండేవి. అదే సమయం లో పశ్చిమదేశాల సుగంధ పరిమళాలు అతిచౌకగా లభించేవి. పోటీని తట్టుకునేందుకు స్వదేశీ పరిశ్రమలు కూడా ఆల్కహాల్‌ను వాడటం ప్రారంభించడంతో ఈ కళ అంతరించే దశకు చేరుకున్నది.కొవిడ్ కారణంగా కొత్తకొత్త రంగాల్లో అడుగుపెడుతున్న యువత.. దీనిపై కూడా దృష్టిసారించింది. దేశంలోని చేతివృత్తిదారులు, మారుతున్న వినియోగదారుల సంస్కృతికి మధ్య ఉన్న అంతరాన్ని కొత్త తరం పసిగట్టింది. వినియోగదారుల ఆలోచనలకు అనుగుణంగా అంతరించిపోయే దశలో ఉన్న ఆనాటి కళను నేటి యువత తెరపైకి తీసుకొచ్చింది. పలువురు పారిశ్రామికవేత్తలు స్టార్టప్‌ల ద్వారా అత్తరు పరిశ్రమ కు మళ్లీ పురుడుపోశారు. సేంద్రియ పద్ధతుల్లో పం డించిన పూలను వాడుతూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మట్టి, వాన కురిసేటప్పుడు వచ్చే వాసన తదితర ప్రత్యేక వెరైటీలతో విదేశాలకు ఎగుమతులు చేసే స్థాయికి ఎదిగారు. ఐరోపా, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, మధ్యప్రాచ్య దేశాల్లో వీటికి గిరాకీ ఎక్కువ. ఆల్కహాల్ లేకపోవడంతో అరబ్ దేశా ల్లో వీటిని విరివిగా వినియోగిస్తున్నారు. మరోవైపు చుట్టుపక్కల ప్రాంతాల్లో పూలు సాగు చేసే రైతులు లాభాల బాటపట్టారు. శీతాకాలం, పెండ్లిళ్ల సీజన్, క్రిస్మస్, రంజాన్ తదితర పర్వదినాల సమయంలో వీటికి డిమాండ్ ఉంటున్నది. 6 ఎంఎల్ అత్తరును 20 డాలర్లకు విక్రయిస్తున్నారంటేనే వీటికున్న డిమాండ్‌ను అర్థం చేసుకోవచ్చు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సుగంధ పరిమళా ల పరిశ్రమకు కేంద్ర ప్రభు త్వం ప్రోత్సాహం అందించి వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉన్నది.

## తగ్గిన కరెంట్ ఖాతా లోటు

### క్యూ2లో 8.3 బిలియన్ డాలర్లు

**ముంబై,**

వాణిజ్యలోటు దిగిరావడం, సర్వీసుల ఎగుమతులు పెరగడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో భారత్ కరెంట్ ఖాతా లోటు (క్యాడ్) భారీగా తగ్గింది. ఈ మూడు నెలల కాలంలో ఇది జీడీపీలో 1 శాతానికి (8.3 బిలియన్ డాలర్లు) చేరినట్టు మంగళవారం విడుదలైన రిజర్వ్‌బ్యాంక్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరం జూలై-సెప్టెంబర్‌లో జీడీపీలో 3.8 శాతం (30.9 బిలియన్ డాలర్లు) క్యాడ్ నమోదయ్యింది. దేశంలోకి వచ్చి, పోయే విదేశీ మారక ద్రవ్యం మధ్య వ్యత్యాసాన్ని కరెంట్ ఖాతా లోటుగా వ్యవహరిస్తారు.ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం ఏప్రిల్-జూన్‌లో ఇది జీడీపీలో 1.1 శాతం (9.2 బిలియన్ డాలర్లు). 2022-23 క్యూ2లో 78.3 బిలియన్ డాలర్లున్న వాణిజ్యలోటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయ త్రైమాసికంలో 61 బిలియన్ డాలర్లకు తగ్గగా, సాఫ్ట్‌వేర్, బిజినెస్, ట్రావెల్ తదితర సర్వీసుల ఎగుమతులు 4.2 శాతం వృద్ధిచెందినట్టు ఆర్బీఐ తెలిపింది.

## రెమిటెన్సులు 28 బిలియన్ డాలర్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న భారతీయుల నుంచి వచ్చిన రెమిటెన్సులు గత ఏడాది ఇదేకాలంతో పోలిస్తే 2.6 శాతం పెరిగి 28.1 బిలియన్ డాలర్లకు చేరాయి. దేశంలో పెట్టుబడుల ద్వారా వచ్చిన ఆదాయం చెల్లింపులు 11.8 బిలియన్ డాలర్ల నుంచి 12.2 బిలియన్ డాలర్లకు పెరిగాయి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఖాతాలో నికరంగా 0.3 బిలియన్ డాలర్లు దేశం నుంచి తరలివెళ్లాయి. నిరుడు క్యూ1లో దేశంలోకి 6.2 బిలియన్ డాలర్లు తరలివచ్చాయి. ఇక విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు 6.5 బిలియన్ డాలర్ల నుంచి 4.9 బిలియన్ డాలర్లకు తగ్గాయి.కార్పొరేట్లు తీసుకున్న విదేశీ వాణిజ్య రుణాల మొత్తం 1.8 బిలియన్ డాలర్లు దేశంలోకి రాగా, గత ఏడాది ఈ ఖాతా నుంచి 0.5 బిలియన్ డాలర్లు వెలుపలికి వెళ్లాయి. ప్రవాసుల డిపాజిట్లు 2.5 బిలియన్ డాలర్ల నుంచి 3.2 బిలియన్ డాలర్లకు పెరిగాయి. సమీక్షా త్రైమాసికంలో విదేశీ మారక నిల్వలు 2.5 బిలియన్ డాలర్లు పెరిగాయని ఆర్బీఐ వెల్లడించింది. నిరుడు ఇదే సమయంలో 30.4 బిలియన్ డాలర్ల నిల్వలు తరిగిపోయాయి. కమోడిటీ ధరలు పెరగకపోతే, ప్రస్తుత పూర్తి ఆర్థిక సంవత్సరంలో క్యాడ్ జీడీపీలో 1.5-1.6 శాతం మేర ఉండవచ్చని అంచనా వేస్తున్నట్టు ఇక్రా చీఫ్ ఎకనామిస్ట్ అదితి నాయర్ చెప్పారు.




# అత్యాశపరుడికి ఎంత సంపాదించినా సంతోషం ఉండదు.. అలాంటివారు..



వృద్ధుడైన ఓ వస్త్ర వ్యాపారి తన వ్యాపార బాధ్యతలను కొడుక్కు అప్పగించాలనుకున్నాడు. వ్యాపారంలో కొన్ని మెలకువలు చెప్పాడు. తనను ఆశీర్వదించాల్సిందిగా కోరుతూ తండ్రి పాదాలకు నమస్కరించాడు కొడుకు. 'వ్యాపారంలోనే కాదు, ఏ విషయంలోనూ అత్యాశకు పోవద్దు' అని దీవించాడు తండ్రి. 'ఆశ లేకపోతే ఎలా సంపాదించగలం?' అన్నాడు కొడుకు. దానికి వ్యాపారి నవ్వుతూ 'సముద్రానికైనా హద్దులుంటాయేమో కానీ, ఆశకు ఉండవు. దీనికి సంబంధించిన ఒక కథ చెబుతాను విను..' అంటూ ఇలా చెప్పాడు. 'ఒక చక్రవర్తికి కడుపులో కణితి వచ్చింది. పక్క రాజ్యంలో చక్కటి శస్త్రచికిత్స నిపుణుడు ఉన్నాడని తెలిసింది. అయితే ఆ వైద్యుడు ఆశబోతు అని చెవిన పడింది. అతణ్ని పిలిపించే ఆలోచన విరమించుకున్నాడు చక్రవర్తి. అయితే రోజులు గడిచేకొద్దీ కణితి నొప్పి తీవ్రమైంది. ఇక లాభం లేదని ఆ వైద్యుడిని పిలిపించాడు. 'నేను మిమ్మల్ని పరిపూర్ణ ఆరోగ్యవంతుణ్ని చేస్తాను. అయితే, నేను అడిగింది ఇవ్వాలి' అని కోరాడు. 'నాకు నయం చేస్తే.. ఈ రాజ్యమంతా నీకు రాసిస్తాను' అన్నాడు చక్రవర్తి. చెప్పినట్లే కణితి తొలగించి, చక్రవర్తిని సంపూర్ణ ఆరోగ్యవంతుణ్ని చేశాడు వైద్యుడు. ఇచ్చిన మాట ప్రకారం రాజ్యమంతా వైద్యుడికి కట్టబెట్టబోయాడు చక్రవర్తి. అయినా తృప్తి చెందని వైద్యుడు 'మరి దాని మాటేమిటి?' అంటూ ఆకాశం వంక చూశాడు. ఆకాశాన్ని కూడా తనకే ధారాదత్తం చేయమంటున్న వైద్యుడి అత్యాశకు చక్రవర్తితోపాటు అక్కడున్నవారంతా ఆశ్చర్యపోయారు. అత్యాశపరుడికి ఎంత సంపాదించినా సంతోషం ఉండదు. అలాంటివాళ్లు సుఖపడిన దాఖలాలు లేవు' అని కథ ముగించాడు. మితిమీరిన ఆశాపాశంలో చిక్కుకోకుండా ధర్మంగా వ్యాపారం చేసుకో అని కొడుకును దీవించాడు. ఆశలేని వాడే అందరికన్నా అదృష్టవంతుడని తెలుసుకున్నాడు కొడుకు. ధర్మబద్ధంగా వ్యాపారం కొనసాగించాడు.

## మీరు ఐటీ ప్రొఫెషనలా.. ఇదిగో ఇలా చేస్తే రూ. 52 వేలు ఆదా చేయొచ్చు !

నోయిడా కేంద్రంగా సేవలు అందిస్తున్న ఐటీ కంపెనీలో సంజయ్ తోమర్ ఒక ఐటీ ప్రొఫెషనల్. ఆయన వేతన చెల్లింపులన్నీ ట్యాక్స్ ఫ్రెండ్లీగా ఉంటాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచి 'కొత్త ఐటీ పాలసీ'.. డిఫాల్ట్‌గా పెట్టింది కేంద్రం. కానీ పాత ఐటీ విధానంతో పోలిస్తే నూతన ఐటీ పాలసీలో చెప్పుకోదగ్గ పన్ను మినహాయింపులు ఉండవు. ఒకవేళ సంజయ్ తోమర్ ఐటీ రిటర్న్స్ దాఖలు చేయడంలో పాత ఐటీ పాలసీని ఎంచుకుంటే ప్రతిఏటా రూ.52 వేలకు పైగా ఆదాయం పన్ను ఆదా చేయగలడు. అదెలాగో తెలుసుకుందాం..!ముందుగా సంజయ్ తోమర్ తాను పాత ఐటీ పాలసీలోనే ఐటీ రిటర్న్స్ దాఖలు చేస్తానని కంపెనీ యాజమాన్యానికి తెలియజేయాల్సి ఉంటుంది. ఎందుకంటే తాను ఐటీ నిపుణుడైనా.. అద్దె ఇంటిలోనే నివసిస్తున్నాడు. తన పిల్లల ఉన్నత విద్యాభ్యాసం కోసం తీసుకున్న ఎడ్యుకేషన్ లోన్ చెల్లిస్తున్నాడు. తన కుటుంబంతోపాటు తల్లికి కలిపి హెల్త్ బీమా పాలసీ తీసుకున్నాడు. ఇంటి అద్దె, పిల్లల విద్యాభ్యాస రుణం చెల్లింపులు, హెల్త్ బీమాలకు ఆదాయం పన్ను చట్టంలోని 80సీ సెక్షన్ కింద పన్ను మినహాయింపు లభిస్తుంది. కొత్త ఐటీ పాలసీలో ఇవేవీ ఉండవు. ఆదాయం పన్ను చట్టం 80సీ సెక్షన్ కింద పూర్తిగా రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు క్లయిమ్ చేస్తే దాదాపు రూ.30 వేల పన్ను ఆదా అవుతుంది.ఇక కంపెనీ యాజమాన్యం సంజయ్ తోమర్ కనీస వేతనంలో 10 శాతం ఎన్పీఎస్ (నేషనల్ పెన్షన్ స్కీం) కింద కట్ చేయడంతో ప్రతి నెలా రూ.4,000 చొప్పున ఏటా రూ.48 వేలు పొదుపు అవుతుంది. దీనికి ఆదాయం పన్ను చట్టంలోని 80సీసీడీ (2) సెక్షన్ కింద రూ.10 వేల వరకూ పన్ను మినహాయింపు లభిస్తుంది. ఆయన సొంతంగా ఏడాదికి మరో రూ.50 వేలు ఎన్పీఎస్‌లో పెట్టుబడులు పెడుతున్నాడు. దీనికి ఆదాయం పన్ను చట్టంలోని 80సీసీడీ (1బీ) సెక్షన్ కింద రూ.10,400 వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది. దీనికి తోడు ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ లో రూ.1.20 లక్షలు పెట్టుబడి పెట్టాడు.ప్రస్తుతం ఏటా రూ.4.80 లక్షల వేతనం అందుకుంటున్న సంజయ్ తోమర్‌కు కరవు భత్యం రూ.2.40 లక్షలు, స్పెషల్ అలవెన్స్ రూ.5,87,328, ఫ్యుయల్ రీయింబర్స్ మెంట్ రూ.40 వేలు, మీల్ కూపన్లు రూ.24 వేలు, దిన పత్రికలు, మ్యాగజైన్ల బిల్లు రూ.6000, టెలిఫోన్ రీయింబర్స్ మెంట్ రూ.18 వేలు, ఎల్టీఏ రూ.72 వేలు, పీఎఫ్ కోసం కంపెనీ యాజమాన్యం భాగస్వామ్యం రూ.21,600, ఎన్పీఎస్ కింద రూ.48 వేలతోపాటు బ్యాంకుల్లో వివిధ ఖాతాల వడ్డీ రూపేణా ఆదాయం రూ.6,000 కలుపుకుంటే సంజయ్ తోమర్ ఏటా సంపాదిస్తున్న ఆదాయం రూ.15,52,928.

# నీరసించిన భారీ ఐపీవోలు




## ఈ ఏడాది రూ.52,000 కోట్లకే పరిమితం

**న్యూఢిల్లీ,**

గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది భారీ కంపెనీ (మెయిన్-బోర్డ్ ఐపీవో)ల పబ్లిక్ ఇష్యూల విలువ తగ్గుముఖం పట్టింది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)ల సంఖ్య పెరిగినా.. నిధుల సమీకరణ మాత్రం పడిపోయింది. ఈ ఏడాది 58 భారీ ఐపీవోలు రాగా, వాటి విలువ రూ.52,637 కోట్లుగా నమోదైంది. ఇందులో రూ.3,200 కోట్ల నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ రీట్ ఐపీవో కూడా ఉన్నది. అయి తే నిరుడు 40 ఐపీవోలే వచ్చినప్పటికీ వాటి ద్వారా ఆయా సంస్థలు రూ.59,302 కోట్ల నిధులను సమీకరించాయి. కానీ ఇందులో మూడింటా ఒక వంతు (35 శాతం) ఒక్క ఎల్ఐసీ ఐపీవోదే కావడం గమనార్హం.

ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం ఐపీవో విలువ రూ.20,557 కోట్లుగా ఉన్నది మరి. ఇక అంతకుముందు ఏడాది 2021లో 69 కంపెనీలు ఏకంగా రూ.1.2 లక్షల కోట్ల నిధులను చేజిక్కించుకున్నాయి. ఒక ఏడాది ఈ స్థాయిలో భారీ కంపెనీల పబ్లిక్ ఇష్యూల విలువ నమోదు కావడం ఇదే తొలిసారి. ఇదిలావుంటే అంతర్జాతీయ మార్కెట్లలో ఒడిదుడుకులు, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల వల్లే ఈసారి ఐపీవోల విలువ ఆశించిన స్థాయిలో లేదన్న అభిప్రాయాలు మార్కెట్ నిపుణుల నుంచి వ్యక్తమవుతున్నాయి.

**క్యూలో 24 కంపెనీలు**

పబ్లిక్ ఇష్యూలకు సంబంధించి మార్కెట్ రెగ్యులేటర్ సెబీ నుంచి అనుమతులు పొంది నా.. ఐపీవోలకు ఇంకా రాని కంపెనీలు దాదాపు 24 ఉన్నా యి. వీటన్నిటి విలువ రూ.26,000 కోట్లపైనే. ఇక మరో 32కుపైగా సంస్థలు తమ డ్రాఫ్ట్ పేపర్లను సెబీ వద్దకు ఐపీవోల అనుమతి కోసం పంపించాయి. ఆమోదం లభిస్తే మార్కెట్ల నుంచి రూ.35,000 కోట్లకుపైగా నిధులను ఇవి సమీకరించే వీలున్నది. దీంతో అన్నీ అనుకూలిస్తే వచ్చే ఏడాది రికార్డు స్థాయిలో ఐపీవోలు మార్కెట్‌ను తాకడం ఖాయమన్న అంచనాలు వినిపిస్తున్నాయి. కాగా, ఈ ఏడాది వచ్చిన ఐపీవోల్లో చిన్న, మధ్యతరహా సంస్థలవి 181 ఉన్నాయి. వీటి విలువ రికార్డు స్థాయిలో రూ.4,643 కోట్లు.

# మీ హోం లోన్‌తో రూ.61 వేల పన్ను ఆదా చేయడం ఎలా..?!

హైదరాబాద్‌లోని ఓ ప్రభుత్వ బ్యాంకు శాఖ మేనేజర్‌గా పని చేస్తున్న సత్య ప్రకాశ్.. తక్కువ ఆదాయ పన్ను చెల్లిస్తుంటారు. దీనికి కారణం అతని వేతన చెల్లింపులు టాక్స్ ఫ్రెండ్లీగా ఉండటమే. బ్యాంకు మేనేజర్‌గా ఇంటి రుణం, బ్యాంకు యాజమాన్యం నుంచి ఎన్పీఎస్ బెనిఫిట్ కల్పించడం తదితర అంశాలతో సత్యప్రకాశ్ చెల్లిస్తున్న ఆదాయం తక్కువగా ఉంటుంది. సదరు బ్యాంకు యాజమాన్యం ఇతర సిబ్బందితోపాటు సత్య ప్రకాశ్‌కు కూడా రిటైర్మెంట్ బెనిఫిట్‌గా 'ఎన్పీఎస్' ఆఫర్ చేసింది. దీనికి తోడు సత్య ప్రకాశ్ సొంతంగా ఏటా రూ.50 వేలు %--%ఎన్పీఎస్' లో మదుపు చేస్తున్నారు. ఆదాయం పన్ను చట్టంలోని 80సీసీడీ (2) సెక్షన్ ప్రకారం బేసిక్ వేతనంలో పది శాతం ఎన్పీఎస్‌లో మదుపు చేస్తే టాక్స్ ఫ్రీ లభిస్తుంది. ఒకవేళ ప్రతి నెలా రూ.5,389 (బేసిక్ వేతనంలో పదిశాతం) ఎన్పీఎస్‌లో జమ చేస్తే సత్య ప్రకాశ్ చెల్లించాల్సిన పన్ను దాదాపు రూ.13,500 తగ్గుతుంది.బ్యాంకు ఉద్యోగిగా సత్య ప్రకాశ్ ఆకర్షణీయ రాయితీలతో ఇంటి రుణం తీసుకున్నారు. సొంతిల్లు కొనుగోలు చేయడానికి 20



ఏండ్ల టెన్యూర్‌తో ఏడు శాతం వడ్డీపై రూ.25 లక్షలు ఇంటి రుణం తీసుకున్నారు. దీని ప్రకారం ఈఎంఐ రూ.20 వేలు, ప్రతిఏటా చెల్లించే వార్షిక వడ్డీ సుమారు రూ.1.5 లక్షలు ఉంటుంది. దీంతో దాదాపు రూ.31 వేల పన్ను తగ్గుతుంది.

ప్రభుత్వ రంగ బ్యాంకులో పని చేస్తున్నందున సత్య ప్రకాశ్.. టాక్స్ ఫ్రీ అలవెన్స్‌లు కూడా పొందే అవకాశాలు ఉన్నాయి. మెడికల్ అలవెన్స్ లేదా బుక్స్ %--% దినపత్రికల బిల్లులతో పన్ను ఆదా అవుతుంది. ఈ రూపంలో రూ.9,500 పన్ను తగ్గుతుంది. తన భార్యా పిల్లలతోపాటు తల్లిదండ్రులకు హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకుంటారు. ఆ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం రూ.25 వేలు ఉంటే.. పన్ను రూ.5,200 తగ్గుతుంది. ఇంకా జీవిత బీమా పాలసీలతో మరి కొంత పన్ను ఆదా అవుతుంది.సత్య ప్రకాశ్ వార్షిక వేతనం రూ.6,46,580, కరవు భత్యం రూ.2,86,092, స్పెషల్ అలవెన్స్ 1,52,976, కన్వీనెన్స్ అలవెన్స్ రూ.48 వేలు, మెడికల్ అలవెన్స్ రూ.10,500, న్యూస్ పేపర్లు, పుస్తకాల అలవెన్స్ రూ.6,000, మీల్ కూపన్స్ రూ.4,200, టెలిఫోన్ బిల్లు రీయింబర్స్ మెంట్ రూ.3,600, ఎల్టీఏ రూ.40 వేలు, ఎన్పీఎస్'లో బ్యాంకు యాజమాన్యం భాగస్వామ్యం రూ.85,252, సత్య ప్రకాశ్ సొంతంగా రూ.50 వేలు (పది శాతం వరకూ పన్ను మినహాయింపు), ఇతర మార్గాల్లో ఆదాయం రూ.25,500 కలిపి మొత్తం రూ.12,52,300.మొత్తం రూ.12,52,300 ఆదాయంలో ప్రతి ఏటా ఎన్పీఎస్ (ఆదాయం పన్ను చట్టంలోని 80సీసీడీ (2)) కింద రూ.96 వేలు, జీవీ బీమా రూ.60 వేలు, ఎన్పీఎస్ (ఆదాయం పన్ను చట్టంలోని 80సీసీడీ (1బీ) కింద రూ.50 వేలు కలుపుకుంటే మొత్తం రూ.2,06,000పై పన్ను ఆదా అవుతుంది. వీటితోపాటు ఇంటి రుణంపై వడ్డీ చెల్లింపులు రూ.1.50 లక్షలు, వైద్య ఆరోగ్య బీమా కింద రూ.25 వేలు కలుపుకుంటే రూ.1.75 లక్షలు పన్ను మినహాయింపు పొందొచ్చు. దీని ప్రకారం ప్రతి ఏటా రూ.85,020 పన్ను చెల్లించాల్సి ఉండగా, రూ.61,603 పన్ను ఆదా అవుతుంది.

# దళిత ప్రధాని కార్డు దరి చేర్చేనా?

కిందటేడాది కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా రాజ్యసభలో ప్రతిపక్ష నేత ఎం.మల్లికార్జున్ ఖర్గే ఎన్నికయ్యారు. 24 ఏండ్ల తర్వాత నెహ్రూ-గాంధీ కుటుంబానికి సంబంధం లేని బయటి వ్యక్తికి ఈ పదవి లభించిందని కొందరు సంబరపడ్డారు. బాబూ జగ్జీవన్‌రామ్ తర్వాత 52 ఏండ్లకు మరోసారి దళిత వ్యక్తిని అధ్యక్ష పీఠంపై కూర్చోబెట్టిన కాంగ్రెస్ తాజాగా ప్రధాని అభ్యర్థిగా ఖర్గే పేరును జపిస్తున్నది. ఎన్నికల వేళ 'దళిత ప్రధాని' కార్డును కాంగ్రెస్ తెరపైకి తీసుకురావడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.1998 నుంచి 2022 వరకు సోనియా గాంధీ, ఆమె కుమారుడు రాహుల్‌గాంధీ కాంగ్రెస్ అధినేతలుగా ఉన్నా రు. కానీ వరుస వైఫల్యాలతో అనూహ్యంగా ఖర్గేను కాంగ్రె స్ పార్టీ జాతీయ అధ్యక్షుడిని చేసింది. తాజాగా ఆ పార్టీ దళిత ప్రధాని కార్డును ప్రయోగిస్తున్నట్టు తెలుస్తున్నది.సోనియా, రాహుల్‌గాంధీ నాయకత్వంలో వరుసగా రెండు పార్లమెంటు ఎన్నికల్లో (2014, 2019) కాంగ్రెస్ ఘోర పరాజయాలను చవిచూసింది. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు పొందాలంటే కనీసం 55 స్థానాలు అవసరం. ఈ రెండుసార్లూ కాంగ్రెస్ కేవలం 44, 52 సీట్లతో సరిపెట్టుకున్నది. గత పదేండ్లుగా భారత పార్లమెంటు దిగువ సభలో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా దక్కకపోవడం ఆ పార్టీ కేంద్ర నాయకత్వ సామర్థ్యానికి నిదర్శనం. దేశ చరిత్రలో కాంగ్రెస్ పదేండ్లు అధికారంలో లేకపోవడం ఇదే మొదటిసారి.



1998 మధ్యంతర ఎన్నికల్లో వాజపేయి నేతృత్వంలో బీజేపీ రెండోసారి హస్తినలో అధికారం చేపట్టింది. అప్పుడు హడావుడిగా అధ్యక్ష పదవి నుంచి బీహార్ బీసీ నేత సీతా రాం కేసరీని తొలగించారు. దీంతో కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సోనియాగాంధీ నియామకం సాఫీగా జరిగిపోయింది. అనంతరం 1999 పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ కనిష్ఠ స్థాయికి (114 సీట్లు) పడిపోయింది. కాంగ్రెస్ పార్టీలో చీలిక ఫలితంగా పార్టీ ఉనికిని, దానిపై తన కుటుంబ పట్టు ను 2004 పార్లమెంటు ఎన్నికల్లో గెలుపు ద్వారా కాపాడుకోవడానికి ఏ కాంగ్రెస్ అధినేత చూపించని చొరవను సోని యా గాంధీ చూపించారు. వ్యతిరేక రాజకీయ నేపథ్యం ఉన్న రాంవిలాస్ పాశ్వాన్ పార్టీ లోక్ జన్‌శక్తి, డీఎంకేలతో కాంగ్రెస్ కూటమి కట్టింది. పొత్తుల ద్వారా కాంగ్రెస్ బలాన్ని 114 నుంచి 145 వరకు సోనియా తీసుకురాగలిగారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 138 సీట్లతో సరిపెట్టుకున్నది. ఆర్జేడీ, డీఎంకే వంటి కాంగ్రెస్ మిత్రపక్షాలతోపాటు వామపక్షాల బలం మొదటిసారి గణనీయంగా పెరిగింది.బయటినుంచి కమ్యూనిస్టుల మద్దతుతో కాంగ్రెస్ నాయకత్వంలో తొలి సంకీర్ణ సర్కారు ఢిల్లీలో గద్దెనెక్కే అవకాశం వచ్చింది. ఈ ఎన్నికల్లో అప్రకటిత ప్రధాని అభ్యర్థి సోనియా గాంధీనే. కానీ, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) నేతగా సోనియా ఎన్నికయ్యాక జరిగిన అనుకోని పరిణామాలతో ఆమె ప్రధాని పదవిని త్యాగం చేశారు. వెంటనే మాజీ ఆర్థికమంత్రి మన్మోహన్‌సింగ్‌ను ప్రధాని పదవికి సోనియా నామినేట్ చేశారు. మన్మోహన్‌ను ప్రధాని పీఠంపై కూర్చోబెట్టినా అన్ని అధికారాలూ తమ గుప్పిట పెట్టుకొని చేసిన మొదటి ఐదేండ్ల 'బ్యాక్ సీట్ డ్రైవింగ్' సోనియా కుటుంబానికి కలిసొచ్చింది.అమెరికాతో అణు సహకార ఒప్పందానికి నిరసనగా కమ్యూనిస్టులు దూరమైనా, ఆర్జేడీ యూపీఏ నుంచి వాకౌ ట్ చేసినా 2009 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 206 సీట్లు కైవసం చేసుకోగలిగింది. ఆ తర్వాత యూపీఏ-2 పాలనలో మన్మోహన్ నామమాత్ర ప్రధానిగా మిగిలారు. పదేం డ్ల పాలనలో వైఫల్యాలు ఆకాశాన్నంటాయి. కాంగ్రెస్ ప్రధానిగా మన్మోహన్‌కు తగిన గౌరవం పార్టీ అధినాయకత్వమే ఇవ్వలేదు. వీటికితోడు 2013లో రాహుల్‌గాంధీ కాంగ్రెస్ ఉపాధ్యక్ష హోదాలో తన సొంత సర్కారు జారీచేసిన ఒక ఆర్డినెన్స్ కాపీని బహిరంగంగా చింపి ముక్కలుచేయడం ఘోర తప్పిదంగా పరిణమించింది.2014 లోక్‌సభ ఎన్నికలకు ఏడాది ముందే ప్రధాని అభ్యర్థిగా నాటి గుజరాత్ సీఎం నరేంద్రమోదీ పేరును బీజే పీ ప్రకటించింది. అయినా, అప్రకటిత ప్రధాని అభ్యర్థిగా రాహుల్.. ఆయన తల్లి సోనియా, సోదరి ప్రియాంక చేసిన ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ స్కోరును 44 సీట్లకు పడిపోకుండా ఆపలేకపోయింది. పార్లమెంటు ఎన్నికలకు ఏడాదిన్నర ముందు 2017లో కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టిన రాహుల్‌కు 2019 ఎన్నికలు నిరాశే మిగిల్చాయి. కాంగ్రెస్ బలం లోక్‌సభలో 8 స్థానాలు పెరిగి 52కు చేరింది. కానీ అమేథీలో రాహుల్ ఓడిపోయారు. పార్లమెంటు ఎన్నికలకు సెమీఫైనల్‌గా పరిగణించే మొన్నటి మూడు హిందీ రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ చావు దెబ్బతిన్నది.2019 పార్లమెంటు ఎన్నికల్లో ఓడిన వెంటనే రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన అధ్యక్ష పీఠంపై చాలా ఆలస్యంగా 2022లో దళితనేత ఖర్గేను అధినాయకత్వం కూర్చోబెట్టింది. ఈసారి కూడా వెనుక సీటు డ్రైవింగ్‌తో ముందుకు నెట్టుకుంటూ పోవచ్చనేది సోనియా, రాహుల్, ప్రియాంక ఆలోచన. ఏఐసీసీ అధ్యక్షుడిగా ఖర్గే ఎన్నికైన ఏడాదికి ఇండియా కూటమిలో కొత్త నాటకానికి తెరతీశా రు. 18వ లోక్‌సభ ఎన్నికల్లో కూటమి ప్రధాని అభ్యర్థిగా ఖర్గే పేరును తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల అధ్యక్షులు ప్రతిపాదించడం కాంగ్రెస్ అనుకూల ప్రతిపక్ష రాజకీయాల్లో కొత్త మలుపు. భారత్ జోడో యాత్రతో కాస్త జనాకర్షణ సంపాదించానని భావిస్తున్న రాహుల్ గాంధీని ఇండియా ప్రధాని అభ్యర్థిగా ప్రకటిస్తే ఎక్కడ కొంప మునుగుతుందోననే భయంతో ఈ రెండు ప్రాంతీయ పక్షాలు ఖర్గే పేరును ప్రతిపాదించాయి. తమ కూటమికి ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సీట్లు వచ్చాక ప్రధాని పదవి సం గతి చూద్దామని చెప్పి ఖర్గే తప్పించుకున్నారు. భవిష్యత్తు చిత్రం ఏమిటో ఖర్గేకు తెలియనిది కాదు.ఖర్గే పేరు ప్రతిపాదనపై బీహార్ బడా నేతలు నితీశ్ కుమార్, లాలూ ప్రసాద్ నిరసన తెలిపారని కూడా వార్తలొచ్చాయి. ఉత్తరాదిన, ప్రధానంగా హిందీ రాష్ట్రాల్లో దళిత ప్రధాని కావాలంటే 'కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమికి ఓటేయండి' అనే నినాదం ఓట్లు రాల్చదనే వాస్తవం ఈ ఇద్దరు జనతా పరివార్ బీసీ నాయకులకు తెలుసు. 1990 మార్చి నుంచి బీహార్‌లో అగ్రవర్ణాలకు చెందిన వారిని ముఖ్యమంత్రులుగా కాకుండా చేసిన లాలూ, నితీశ్‌కు ఎమర్జెన్సీ నాటి నుంచి ఇప్పటి వరకూ నడిచిన ఎన్నికల రాజకీయాలు బాగానే గుర్తున్నాయి.1979లో కేంద్రంలోని జనతా ప్రభుత్వం అంతర్గత వైరుధ్యాలతో కూలిపోయి ప్రధాని మొరార్జీ దేశాయ్ రాజీనామా చేశారు. ఆ తర్వాత జనతా పార్టీ బాబూజీని 'దళిత ప్రధాని'గా చూపించి ఏడో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో కి దూకింది. అప్పట్లో బీజేపీ జనతా పార్టీలో అంతర్భాగం గా ఉండేది. ఈ ఎన్నికల్లో జనతాపార్టీకి 31 సీట్లు, దాదా పు 19 శాతం ఓట్లు మాత్రమే దక్కాయి. స్పష్టమైన విధానాలు, సూత్రబద్ధ రాజకీయాలకు చోటు దొరకని కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని 'ఇండియా' కూటమికి కూడా దళిత ప్రధాని నినాదం వచ్చే ఎన్నికల్లో పని చేయదనేది ఉత్తరాది రాజకీయాలపై అవగాహన ఉన్న ఎన్నికల విశ్లేషకులకు తెలుసు. ఉత్తరాది సమాజంలో వచ్చిన మార్పులు గమనించకుండా కేవలం 'దళిత ప్రధాని' అనే నినాదంతో ఎన్నికలకు పోతే కాంగ్రెస్ పార్టీకి గానీ, 'ఇండియా కూటమి'కి గానీ ఎలాంటి ఫాయిదా ఉండదనడంలో ఏ మాత్ర సందేహం లేదు.

# పకడ్బందీగా ప్రజాపాలన

## జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి టెలికాన్ఫరెన్స్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్రంలోని 12769 గ్రామ పంచాయతీలు, 3626 మున్సిపల్ వార్డులతో కలిపి మొత్తం 16395 ప్రదేశాలలో ప్రజాపాలన సదస్సులు నిర్వహించడానికి 3714 అధికార బృందాలను ఏర్పాటు చేశామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. నేడు రాష్ట్ర ముఖ్యమంస్టీర్ గారు విడుదల చేసిన దరకాస్తు ఫారాలు అన్ని గ్రామాల్లో విస్తృతంగా అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమ పర్యవేక్షణకు అన్ని ఉమ్మడి జిల్లాలకు సీనియర్ అధికారులను నియమించామని తెలిపారు. గ్రామ సభలు ఉదయం. 8గంటలకే ప్రారంభమయ్యేలా. జాగ్రత్తలు తీసుకోవాలబి స్పష్టం చేశారు.ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణపై నేడు రాత్రి జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సదర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ మహిళలకు పురుషులకు వేరు వేరు క్యూలైన్లు ఏర్పాటు చేయటమే కాకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రతి 100 దరఖాస్తు దారులకు ఒక కౌంటర్ చొప్పున ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఏ విదమైన ఇబ్బందులు లేకుండా ఉండేందుకు షామియానా, బారికేడింగ్, తాగునీరు తదితర మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజాపాలన కార్యక్రమం మానిటరింగ్ చేయడానికి ప్రతీ జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.ఈ ప్రజాపాలన కార్యక్రమ హాజరయ్యే వారినుండి అభయహస్తం క్రింద మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల కోసం అర్హులైన వారు ముందస్తుగా దరఖాస్తును నింపి ప్రజాపాలనసదస్సు కౌంటర్లో సమర్పించి రశీదును పొందే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ సభల షెడ్యూల్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, పురపాలక శాఖ కమీషనర్ హరిచందన, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ అశోక్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# స్మాల్ క్యాప్ ఫండ్స్‌లో 55 శాతం రిటర్న్స్.. లార్జ్ క్యాప్‌లో 30 శాతమే..!

ప్రతి ఒక్కరూ తమ కుటుంబ భవిష్యత్ అవసరాలు, పిల్లల చదువులు, పెండ్లిండ్ల కోసం పొదుపు చేస్తుంటారు. అటువంటి పొదుపు పథకాల్లో మ్యూచువల్ ఫండ్స్ ఒకటి. స్టాక్ మార్కెట్ల ఆధారిత మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులకు రిస్క్ ఉన్నా రిటర్న్స్ కూడా బాగానే ఉంటాయి. ఈ ఏడాది స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులపై మదుపర్లకు 55 శాతానికి పైగా రిటర్న్స్ లభించాయి. ఉదాహరణకు మీరు ఈ ఏడాది ప్రారంభంలో స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.లక్ష పెట్టుబడి పెట్టారనుకుందాం. ఇప్పడది సుమారు రూ.1.50 లక్షలకు చేరుకుంది.మిడ్ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌లో మదుపుపై 45 శాతానికి పైగా, మల్టీ క్యాప్ ఫండ్స్ మీద 40 శాతానికి పై చిలుకు, ఫ్లెక్సీ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులపైన సుమారు 40 శాతం, లార్జ్ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌లో నిధుల మదుపుపై 30 శాతానికి పైగా రిటర్న్స్ లభించాయి.దేశీయ స్టాక్ మార్కెట్లపై ఓ లుక్కేద్దాం.. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 16 శాతానికి పైగా గ్రోత్ నమోదు చేసింది. ఈ ఏడాది ప్రారంభంలో సెన్సెక్స్ 61 వేల పాయింట్ల వద్ద ట్రేడింగ్ ప్రారంభిస్తే.. ఇప్పుడు 71,106 పాయింట్ల వద్ద ముగిసింది. ఏడాది కాలంలో సెన్సెక్స్ 10 వేల పాయింట్లు పెరిగింది. స్టాక్ మార్కెట్లలో స్టాక్స్ గ్రోత్ తో పోలిస్తే, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు అధిక రిటర్న్స్ ఇస్తాయి.

మ్యూచువల్ ఫండ్స్ వైవిధ్యభరితమైన మ్యూచువల్ ఫండ్స్.. స్మాల్ క్యాప్ లేదా మిడ్ క్యాప్ లేదా లార్జ్ క్యాప్ పేరుతో ఏర్పాటు చేసే 'ప్యాకేజీ' ఫండ్స్. ఒక మ్యూచువల్ ఫండ్ సంస్థలో మనం పెట్టే పెట్టుబడులను ఫండ్ మేనేజర్.. 25 శాతం స్మాల్ క్యాప్, మరో 25 శాతం మిడ్ క్యాప్, 25 శాతం లార్జ్ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తారు. మిగతా 25 శాతం పెట్టుబడులను ఫండ్ మేనేజర్ తన వెసులుబాటును బట్టి ఆయా మ్యూచువల్ ఫండ్స్ లో ఇన్వెస్ట్ చేస్తారు.కంపెనీల వారీగా సింగిల్ ఫండ్ లోనూ పెట్టుబడి పెట్టొచ్చు. ఫ్లెక్సీ ఫండ్స్‌లో మదుపర్ల పెట్టుబడులను వారి చాయిస్‌ను బట్టి స్మాల్ లేదా మిడ్ లేదా లార్జ్ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడి పెడతారు.దేశంలోని కంపెనీలను మూడు రకాలుగా విభజించారు. రూ.5000 కోట్ల లోపు మార్కెట్ క్యాపిటలైజేషన్ గల కంపెనీలను స్మాల్ క్యాప్, రూ.5000-20 వేల కోట్ల మధ్య ఎం-క్యాప్ గల సంస్థలను మిడ్ క్యాప్ కంపెనీలు అని పరిగణిస్తారు. రూ.20 వేల కోట్ల కంటే ఎక్కువ మార్కెట్ క్యాపిటలైజేషన్ గల సంస్థలను లార్జ్ క్యాప్ సంస్థలు అని చెబుతారు. దేశంలోని మొత్తం కంపెనీల్లో టాప్ 100 కంపెనీలు లార్జ్ క్యాప్, 100-250 కంపెనీలు మిడ్ క్యాప్ కంపెనీలుగా, మిగతా కంపెనీలను స్మాల్ క్యాప్ కంపెనీలుగా పరిగణిస్తారు.



# గిరి వికాసం

గిరిజనులను ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకురావడంతోపాటు వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. చెంచులు, ఎస్టీల బీడు భూములను సాగుకు యోగ్యంగా మార్చేందుకు వాటిలో ఉచితంగానే బోర్లు తవ్వించి మోటరుతోపాటు పైపులు, విద్యుత్తు సరఫరాను కల్పించాలనే ఉద్దేశంతో గిరి వికాసం పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఐదు ఎకరాలకుపైగా భూములున్న గిరిజనులను మాత్రమే ఈ పథకానికి అర్హులుగా ఎంపిక చేసింది. అయితే ఈ పథకంలో భాగంగా జిల్లాకు ప్రభుత్వం రూ.2.88 కోట్లు విడుదల చేయగా.. ఇప్పటివరకు రూ.2.51 కోట్లను అధికారులు గిరిజన భూముల అభివృద్ధి కోసం ఖర్చు చేశారు.జిల్లావ్యాప్తంగా 228 బ్లాక్‌లను గుర్తించి 1,474 ఎకరాలను గిరి వికాసం పథకం అమలుకోసం ప్రతిపాదనలు పంపగా.. 180 బ్లాక్‌ల్లోని 1,200 ఎకరాలకు మాత్రమే సర్వే ప్రక్రియ పూర్తైంది. ఇప్పటివరకు 107 బ్లాక్‌ల్లోని 747 ఎకరాలకు సంబంధించి 326 మంది గిరిజన రైతుల భూముల్లో బోర్లు వేయించి.. మోటర్లు బిగించి, విద్యుత్తు సరఫరా కల్పించి అధికారులు సాగుకు యోగ్యంగా మార్చారు. కాగా జిల్లాలో ఎంపిక చేసిన బ్లాక్‌ల్లోని గిరిజనుల భూములను సాగులోకి తెచ్చేందుకు వారు చర్యలను ముమ్మరం చేశారు. మరోవైపు జిల్లావ్యాప్తంగా షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు 1,20,652 మంది ఉన్నారు. ఈ పథకంలో రూపాయి ఖర్చు లేకుండానే బీడు భూములు సాగులోకి వస్తుండడంతో గిరిజన రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.వికారాబాద్, గిరిజన తెగలకు చెందిన ఎస్టీ, చెంచులను ఆర్థికం గా బలోపేతం చేయడంతోపాటు వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు చర్యలు చేపట్టారు. ఇప్ప టికే గిరిజనుల సంక్షేమానికి ఎన్నో రకాల ప్రభు త్వ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. వారి భూములను సాగులోకి తీసుకొచ్చేందుకు గత ప్ర భుత్వం గిరిజనుల బీడు భూముల్లో బోర్లు త వ్వించి బోరు మోటరుతోపాటు విద్యుత్తు లైన్ వే సి వాటిని సాగుకు యోగ్యంగా మార్చాలనే ఉద్దే శంతో గిరి వికాసం పథకాన్ని అమల్లోకి తీసుకొ చ్చింది.బోరు తవ్వించడంతోపాటు బోరు మోట రు, పైపులు, విద్యుత్తు లైన్ తదితరాలన్నీ గిరిజన రైతులకు ఉచితంగానే కల్పిస్తున్నారు. అయితే ఐదెకరాలకు పైగా భూములున్న గిరిజనులను మాత్రమే సీఎం గిరి వికాసం పథకానికి అర్హులు గా ఎంపిక చేశారు. ఇప్పటికే జిల్లాలోని ఎంపీడీ వోలు సంబంధిత మండలాల్లో ఐదెకరాలకు పైగా భూమి ఉన్న అర్హులైన గిరిజనులకు సం బంధించి 228 బ్లాక్‌లకు చెందిన 1.474 ఎకరా లను గిరివికాస్ పథకానికి జిల్లా యంత్రాంగం ప్రతిపాదించింది.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికా రులు సర్వే నిర్వహించిన అనంతరం 326 మం ది రైతులను ఎంపిక చేశారు. ఐదెకరాలకుపైగా భూమి ఉన్న అర్హులైన గిరిజనులకు సంబంధించి గిరిజన రైతుల భూముల్లో బోర్లు తవ్వించి మిగ తా వసతులను కల్పిస్తున్నారు. అలాగే జిల్లాలో ఎంపిక చేసిన బ్లాక్‌లోని గిరిజనుల భూములకు నీరందించి సాగులోకి తీసుకొచ్చేందుకు చర్యలు ముమ్మరం చేశారు. మరోవైపు జిల్లావ్యాప్తంగా షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు 1,20,652 మంది ఉన్నారు.

### రూ.2.88 కోట్ల నిధులు విడుదల

గిరి వికాసం పథకంలో భాగంగా వికారాబాద్ జిల్లాకు ప్రభుత్వం రూ.2.88 కోట్ల నిధులను విడుదల చేసింది. ఇప్పటివరకు రూ.2.51 కోట్ల నిధులను జిల్లా యంత్రాంగం గిరిజన భూముల అభివృద్ధి కోసం ఖర్చు చేసింది. జిల్లావ్యాప్తంగా 228 బ్లాక్‌లను గుర్తించి 1,474 ఎకరాలకు గిరి వికాసం పథకానికి ప్రతిపాదనలను అందజేయ గా, 180 బ్లాక్‌ల్లోని 1,200 ఎకరాలకు సంబం ధించి సంబంధిత అధికారులు సర్వే ప్రక్రియను పూర్తి చేశారు. ఇప్పటివరకు 107 బ్లాక్‌ల్లోని 747 ఎకరాలకు సంబంధించి 326 మంది గిరిజన రైతులను గుర్తించి వారి భూముల్లో బోర్లు వే యించడంతోపాటు మోటర్లు బిగించి, విద్యుత్తు లైన్ ఏర్పాటు చేయడంతోపాటు మిగతా సౌకర్యా లను గిరిజన రైతులకు అందుబాటులోకి తీసుకొ చ్చింది.మరోవైపు జాతీయ గ్రామీణ ఉపాధి హా మీ పథకం ద్వారా భూ అభివృద్ధి పనులు, బోర్ వెల్ రీచార్జ్ గుంతలు, పండ్ల తోటల పెంపకం, గ ట్లపై టేకు మొక్కల పెంపకం, పశువుల పాక, మే కలు, గొర్రెల పాక, కూరగాయల పందిరి, కంపో స్ట్ పిట్‌లు ఇస్తున్నారు. ఉద్యానవన శాఖ ద్వారా జీవనోపాధుల పెంపుదలతోపాటు డ్రిప్, స్ప్రింక్ల ర్ పైపులను పంపిణీ చేయడంతోపాటు వ్యవసా య శాఖ ద్వారా విత్తనాలు, పరికరాలను సబ్సిడీ ద్వారా పంపిణీ చేస్తున్నారు. గిరి వికాసం పథకం తో ఎస్టీలను, చెంచులను ఆర్థికంగా అభివృద్ధిలోకి తీసుకురావడంతోపాటు వివిధ ప్రాంతాలకు వల స వెళ్లిన చెంచులు, గిరిజనులు తిరిగి వచ్చేలా చర్యలు చేపట్టారు.

### గిరిజనుల భూములు సాగులోకి

%గిరిజనుల అభ్యున్నతి కోసం బీడు, సాగు భూ ములకు ఉమ్మడి నీటి వినియోగ వసతులను కల్పిస్తూ వారి జీవన స్థితిగతులను పెంపొం దించేందుకు గిరి వికాసం పథకాన్ని తీసుకొ చ్చారు. గిరిజన తెగలకు చెందిన ఎస్టీ, చెంచు లకు సంబంధించిన చిన్న, సన్నకారు రైతుల భూ ములను సాగులోకి తీసుకొచ్చేందుకు ఈ పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఈ పథ కంలో భాగంగా కనీసం ఇద్దరు అంతకు మించి ఎక్కువ మంది రైతులకు సంబంధించి కనీసం 5 ఎక రాలకుపైగా పొలం కలిగి ఉన్న గిరిజన రైతులు తమ ప్రతిపాదనలను స్థానిక సంబం ధిత అధికారులకు అందజేయాలి.మండల స్థా యిలో సంబంధిత పథకం పర్యవేక్షణతోపాటు లబ్ధిదారుల ఎంపికకు మండల స్థాయిలో తహ సీల్దార్, విద్యుత్తు ఏఈ, ఎంపీడీవోలతో కమిటీ గిరి వికాసం పథకం కోసం ప్రతిపాదించిన భూ మిపై ఎలాంటి వివాదాలు లేవని ధ్రువీక రించాల్సి ఉంటుంది. సాగును దృష్టిలో పెట్టుకొ ని ఒక్కో బ్లాక్‌లో నిర్ణయించిన భూములకు సరిపడా సాగునీటిని అందించేలా బోరు వేయి స్తున్నారు. విద్యుత్తు సౌకర్యం, మోటర్ పంపు, పైపులు తదితరాలు ఉచితంగానే అంద జేస్తు న్నారు.అలాగే ప్రతిపాదించిన బ్లాక్ సమీ పం లో చెక్‌డ్యాంలు, రాక్‌పిల్‌డ్యాం తదితర భూగ ర్భజల వనరులు పెంపొందేలా చర్యలు చేపట్టా రు. జియాలజిస్ట్‌లతో తొలుత సర్వే చే యించి వారి నివేదికల ఆధారంగానే ఎక్కడ భూగర్భ జలాలు ఉన్నాయో ఆ భూముల్లోనే బోర్లు వే యిస్తున్నారు. బోర్లు తవ్వించి, విద్యుత్తు సౌక ర్యం ఇప్పించడంతోపాటు మిగతా శాఖల ద్వా రా అవసరమైన వసతులను కల్పిస్తున్నారు. ఉద్యానవన శాఖ ద్వారా బిందు సేద్యాన్ని గిరి జనుల భూముల్లో ఏర్పాటు చేయిస్తున్నారు.

# బీర సాగు..ఆదాయం బాగు.. ఖర్చు రూ.లక్షన్నర.. రాబడి రూ.4 లక్షలు



## కూరగాయ సాగులో ఆదర్శంగా నిలుస్తున్న రైతు హనీఫ్

గుమ్మడిదల,

కౌలు రైతుగా పంటలను సాగు చేసుకున్న రైతు ఇప్పుడు భూస్వామి అయ్యాడు. కూరగాయ పంటలను సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని మంభాపూర్ శివారులోని గ్రీన్ ఎకర్‌లో రైతుహనీఫ్ కూరగాయలను పండిస్తున్నాడు. ఆధునిక పద్ధతుల్లో కూరగాయలు సాగు చేస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. డిమాండ్ తగ్గుట్టు కూరగాయల పంటలను సాగు చేస్తూ కాసుల వర్షం కురిపిస్తున్నారు. రైతు హనీఫ్ సాగు చేస్తున్న పంటలను రాష్ట్ర, జిల్లా ఉద్యానవనశాఖ అధికారులు, వివిధ రాష్ట్రాల రైతులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అభినందిస్తున్నారు.

### ఖర్చు రూ.లక్షన్నర.. ఆదాయం రూ.4 లక్షలు

మల్చింగ్, పందిరి, డ్రిప్ పద్ధతిలో బీరకాయ పంట సాగు చేస్తున్నాడు. ఎకరా బీర సాగుకు దాదాపు రూ.లక్షన్నర ఖర్చు అవుతాయని, ఇందులో 25 టన్నులు బీర పంట దిడుబడి వస్తుందని రైతు తెలిపాడు. పెట్టుబడి, కూలీల ఖర్చు పోను ఎకరాకు సుమారుగా రూ.4 లక్షలు దిగుబడి సాధిస్తుందని, 12 ఎకరాల్లో రూ.50 లక్షల ఆదాయం సంపాదించవద్చని వివరించాడు. వరి సాగుకన్నా కూరగాయల సాగుతోనే ఆదాయం ఎక్కువగా వస్తుందని చెబుతున్నాడు. రైతులకు కూరగాయల సాగుతో మంచి లాభాలు వస్తాయని వ్యవసాయాధికారులు, ఉద్యానవశాఖ అధికారులు సూచిస్తున్నారు.

### బీర సాగులో లాభాలు..

గ్రీన్ ఎకర్‌లో వరి పంట సాగుకు ప్రతికూల పరిస్థితుల్లో కూరగాయల పంటలపై రైతు హనీఫ్ దృష్టి సారించారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సబ్సిడీలను వినియోగించుకుని కూరగాయలను సాగు చేశాడు. ఆధునిక పద్ధతులను పాటించారు. తనకున్న 20 ఎకరాలలో 8 ఎకరాల్లో మామిడితోట, 12 ఎకరాలు బీర పంటను మల్చింగ్, డ్రిప్, పందిరి సాగు ద్వారా పంటలను సాగు చేస్తున్నారు. ఇప్పుడు ఈబీరపంట కోతకు వచ్చింది. రెండు, మూడు రోజులకోసారి బీరకాయలను మార్కెట్‌కు తరలిస్తున్నారు.

### కూరగాయల పంటలనే నమ్ముకున్న

కూరగాయలను మల్చింగ్, డ్రిప్, పద్ధతిలో సాగు చేస్తున్న. ప్రస్తుతం బీర పంట సాగు చేస్తున్న. మల్చింగ్ ద్వారా కలుపు ఉండదు. డ్రిప్ ద్వారా ప్రతి మొక్కకూ ఎరువు అందిస్తా. చీడ పురుగులకు రసాయన ఎరువులు తక్కువ మొత్తంలో వాడుతాను. అధికంగా సేంద్రియ ఎరువుల వైపే మొగ్గు చూపిస్తా. సీజన్‌ను బట్టి పంట మార్పిడి చేస్తున్న. ఒకసారి టమాట, మరోసారి కాకర, బెండ వంటి కూరగాయల పంటలను సాగు చేస్తాను. డిమాండ్‌ను బట్టి కూరగాయలను సాగు చేస్తూ మంచి లాభాలు సాధించవచ్చు. కూరగాయ పంటలకు కనీస మద్దతు ధర ప్రకటిస్తే రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టి పెడుతారు.

# భూసార పరీక్షలతో అధిక దిగుబడి

## మట్టి స్వభావం తెలుసుకునేందుకు మంచి అవకాశం

## ఇతర పంటల సాగుకు సమాయత్తమవుతున్న రైతులు

ఇబ్రహీంపట్నం,

రాష్ట్రంలో రైతులు వరికి బదులుగా ఇతర పంటలపై దృష్టి సారించాలని ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు, ప్రచారం చేస్తున్నది. ముఖ్యంగా రైతులు ఆరుతడి పంటలైన కూరగాయలు, పప్పుదినుసులు సాగుచేయాలని ప్రభుత్వం తెలియజేస్తున్నందున ప్రతిరైతు తమ వ్యవసాయ పొలాల్లో అనుకూలంగా పండేపంటల వివరాలు తెలుసుకునేందుకు రైతులు తమ వ్యవసాయ పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకుని అనుకూలమైన పంటలను సాగుచేసుకున్నట్లయితే అధిక దిగుబడులు సాధించుకునేందుకు అవకాశముందని ప్రతిరైతు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకుంటే ఎంతో మేలని వ్యవసాయ నిపుణులు అంటున్నారు.రైతు తన పొలంలో అధిక దిగుబడి పొందాలన్నా రసాయన ఎరువుల వాడకం తగ్గించాల న్నా ముందుగా భూసార పరీక్షలు చేయించాలి. మట్టి స్వభావం తెలుసుకోవాల న్నా భూమిలో ఎలాంటి పంటలు పండించుకోవాలన్నా ఏయే ఎరువులు ఎంత మోతాదులో వాడాలో తెలుసుకోవాలన్నా పరీక్ష ఫలితాలకు అనుగుణంగా వాడితే రైతుకు పెట్టుబడి తగ్గడమే కాకుండా ఆశించిన దిగుబడులు వచ్చే అవకాశముంది.ప్రస్తుతం పంటల సాగుకోసం తెలంగాణ వ్యాప్తంగా వ్యవసాయ అధికారులు భూసార పరీక్షలు నిర్వహించేందుకు మట్టి నమూనా సేకరిస్తున్నారు. భూసార పరీక్ష వల్ల కలిగే లాభాలను రైతులకు వివరిస్తున్నారు. యాసంగి పంటల సాగు ప్రారంభంకానున్న నేపథ్యంలో భూసార పరీక్షలకు తరుణమి దేనని అధికారులు పేర్కొంటున్నారు. పంటలు సాగుచేసుకునే ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు.

### మట్టి నమూనా సేకరించే విధానం..

రైతు తన పొలంలో ఒక ఎకరంలో కనీసం ఆరు నుంచి ఎనిమిది చోట్ల ఆంగ్ల అక్షరం ఆకారంలో ఆరు నుంచి ఎనిమిది అంగుళాల లోతు వరకు అంచు మట్టిని తీయాలి. సేకరించిన నమూనాలను బాగా కలిపి శుభ్రమైన గోనె సంచిలో తీసుకోవాలి. ఆ మట్టిని నీడలో పరిచిఆరబెట్టాలి. తర్వాత మట్టిని ఒక పొరగా చేసి నాలుగు భాగాలుగా విభజించాలి. మూలలకు ఎదురుగా ఉన్న మట్టిని తీసుకుని మిగిలిన మట్టిని పారేయాలి. ఇలా కనీసం అరకిలో మట్టి వచ్చే వరకు తీసుకోవాలి.ఇలా తీసుకున్న మట్టిని ఒక ప్లాస్టిక్ సంచిలో వేసి రైతు వివరాల వాటిలో ఉంచాలి. భూసార పరీక్షల కేంద్రానికి వ్యవసాయశాఖ అధికా రి ద్వారా పంపించాలి. మట్టిని భూసార పరీక్ష కేంద్రంలో పరీక్ష చేసి మట్టిలో ఉన్న లవణాలు, సేంద్రియ కర్బనాలు, నత్రజని, భాస్వరం పొటాష్ తదితర పోష కాల స్థాయిని అధిక దిగుబడికి వాడాల్సిన ఎరువుల మోతాదును సూచిస్తారు.

### భూసార పరీక్షలతో లాభాలు..

పొలాల్లోని ప్రధాన పోషకాలు, సూక్ష్మ పోషకాల స్థాయిని తెలుసుకోవచ్చు. మట్టి పరీక్షల ఫలితాలతో ఏ పంట వేయాలి. ఏ పంటకు ఏయే ఎరువులు ఏ మోతాదులో వేయాలి. అనే విషయాలు తెలుసుకునే అవకాశం ఉంది.పంట పొలాల్లో చౌడ ఆమ్లస్థాయిని నిర్ధారించి వాటిని తగ్గించేందుకు అవసరమైన యాజమాన్య పద్ధతులు పాటించే అవకాశం ఉంటుంది. రసాయన ఎరువులపై అనవసర ఖర్చును తగ్గించుకునే అవకాశం ఉంటుంది.

### 20 నుంచి 30 రోజుల్లో ఫలితాలు..

భూసార పరీక్షకు సేకరించిన మట్టిని వ్యవసాయాధికారులు పరీక్షా కేంద్రాలకు పంపుతారు. అధికారులు పంపిన తర్వాత ఇరవై నుంచి ముప్పై రోజుల్లో ఫలితాలను ఆన్‌లైన్‌లో అందజేస్తారు. దీంతోపాటు రైతుకు భూసార పరీక్షలకు సంబంధించిన ఆరోగ్యకార్డును అందజేస్తారు. ప్రస్తుతం భూసార పరీక్షల మట్టిని సేకరించి అందిస్తే కనీసం నెలరోజుల వరకు ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఏటా సగం రైతులకు సంబంధించిన భూసార పరీక్షలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే సగం మంది రైతులకు చెందని భూసార పరీక్షలు పూర్తిచేయాలనే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారు.

### భూసార పరీక్షలు తప్పనిసరి

రైతులు భూసార పరీక్షలు చేయించుని తమ వ్యవసాయ పొలాల్లో అనుకూలమైన పంటలను సాగుచేసుకునేందుకు వీలుంటుంది. అదేవిధంగా అధిక దిగుబడులు సాధించేందుకు సులువుగా ఉంటుంది. భూసారాన్ని బట్టి ఎంతమేరకు ఎరువులను వాడవచ్చునేది తెలిస్తుంది. ప్రస్తుతం రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు తమ పొలాల్లో ఏయేపంటలు సాగుచేసుకుంటే బాగుంటుందో తెలుసుకునేందుకు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి. రైతులు భూసార పరీక్షలు చేయించడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




## క్రేజీ న్యూస్.. 'హనుమాన్' నుంచి మహా మాస్ అప్‌డేట్ వచ్చేసింది

జాంబి రెడ్డి ఫేమ్ టాలీవుడ్ స్టార్ దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం హనుమాన్. భారతీయ ఇతిహాసాల్లోని హనుమంతుని కథ స్ఫూర్తితో ఈ సినిమా రానుంది. ఇందులో జాంబి రెడ్డి కథానాయకుడు తేజ సజా హీరోగా నటిస్తున్నాడు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక సూపర్ హీరో సిరీస్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్‌తో పాటు ట్రైలర్‌లు హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో అందరినీ ఇంప్రెస్ చేస్తున్నాయి. ఇదిలావుంటే.. తాజాగా ఈ మూవీ నుంచి మహా మాస్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్.

## ఉడిపిలో పోరాట ఘట్టాలు

నాగచైతన్య కథానాయకుడిగా చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న చిత్రం 'తండేల్'. మత్స్యకారుల నేపథ్య కథాంశమిది. సాయిపల్లవి కథానాయికగా నటిస్తున్నది. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మిస్తున్నారు. ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ కొద్ది రోజుల క్రితం కర్ణాటక ఉడిపిలో ప్రారంభమైంది. సముద్రం మధ్యలో హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌ను తెరకెక్కిస్తున్నారు. ఈ యాక్షన్ పార్ట్ రొమాంచితంగా ఉంటుందని చెబుతున్నారు. ఈ సినిమా కోసం నాగచైతన్య సరికొత్త మేకోవర్‌తో సిద్ధమయ్యారు. మంగళవారం విడుదల చేసిన పోస్టర్‌లో నాగచైతన్య సముద్రం వైపు నడుస్తు ఆనందంగా కనిపిస్తున్నారు. యధార్ధ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని, యాక్షన్ ప్రధానంగా సాగే ప్రేమకథా చిత్రమిదని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: షామ్‌దత్, సంగీతం: దేవిశ్రీప్రసాద్, రచన-దర్శకత్వం: చందూ మొండేటి.





బీచ్ వద్ద ఎంజాయ్ చేస్తున్న స్రవంతి చొక్కారపు..



## ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు క్రేజీ అప్‌డేట్.. 'దేవర' టీజర్ లోడింగ్.!

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్న తాజా చిత్రం 'దేవర'. కొరటాల శివ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీదేవి గారలపట్టి జాన్వీకపూర్ 'దేవర'తో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అవుతుంది. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలిభాగం 2024 ఏప్రిల్ 5న విడుదల కానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి తారక్ లుక్‌తో పాటు, సైఫ్ అలీఖాన్, జాన్వీకపూర్ లుక్‌లను రిలీజ్ చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ అప్‌డేట్ వచ్చింది.

## నా రియల్ లైఫ్‌కు దగ్గరగా ఉంటుంది

'బబుల్‌గమ్' చిత్రం ద్వారా తెలుగులో కథానాయికగా అరంగేట్రం చేస్తున్నది మానస చౌదరి. రోషన్ కనకాల హీరోగా రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా మానస చౌదరి మాట్లాడుతూ 'మోడలింగ్ రంగం ద్వారా నేను సినిమాల్లోకి ప్రవేశించాను. సినిమాల్లోకి వెళ్తానని చెప్పగానే మా ఫ్యామిలీ ఎంతగానో సపోర్ట్ చేశారు. 'బబుల్‌గమ్' కథ చాలా రియలిస్టిక్‌గా ఉంటుంది. ఈ సినిమాలో నేను జాన్వి అనే పాత్రలో కనిపిస్తా.



# డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం





**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

అన్ని వర్గాల ప్రజలకు తపాల శాఖ ఆధ్వర్యంలో మెరుగైన సేవలు అందిస్తుందని సికింద్రాబాద్ పోస్ట్ ఆఫీస్ సీనియర్ సూపరిండెంట్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. సికింద్రాబాద్ పోస్ట్ ఆఫీస్ సీనియర్ సూపరిండెంట్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ తులసి నగర్ కమ్యూనిటీ హాల్ లో సుకన్య సమృద్ధి యోజన మహోత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తపాల శాఖ అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని ప్రధానంగా ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకం ఎంతో మేలు చేసిందని అన్నారు. తపాల శాఖ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోనీ తులసి నగర్ లో ర్యాలీ అనంతరం అవగాహన సదస్సు లో పోస్ట్ ఆఫీస్ పథకాలు, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్,గ్యాస్ ఇన్సూరెన్స్, సుకన్య సమృద్ధి యోజన,పిపిఎఫ్,ఎస్,బి,ఆర్,డి, ఫిక్స్ డిపాజిట్ అన్ని రకాల పోస్టర్ స్కీంల గురించి సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా తులసి నగర్ కమ్యూనిటీ హాల్ సభ్యులు సుకన్య సమృద్ధి యోజన, ఆధార్ ఆక్సిడెంట్, పాలసీలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ సౌత్ డివిజన్ అసిస్టెంట్ సూపరిండెంట్ దండప్ప, ఎస్పిఎం.సతీష్ కుమార్, కార్యదర్శి. నాగేశ్వరావు, యు.పి.ఎస్ స్కూల్ హెచ్ఎం రమ, కూకట్ పల్లి జ్యుడిషియల్ పబ్లిక్ రిలేషన్ ఇన్స్పెక్టర్ నర్సింలు, జేఎస్టీయూ పోస్ట్ ఆఫీస్ ఇబ్బంది తులసి నగర్ కమ్యూనిటీ అసోసియేషన్ అధ్యక్షులు బాబు,సభ్యులు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# పేద క్రైస్తవులకు నూతన వస్త్రాల పంపిణీ

## కరుణామయుడు ఏసుప్రభు ఆశీస్సులు

## పట్టణ ప్రజలపై ఉండాలి

## బాప్టిస్ట్ చర్చి పాస్టర్ యేసయ్య

**కోదాడ అక్షిత ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మొట్టమొదటిగా వచ్చిన పండుగ క్రిస్మస్. ఈ పండుకు మొట్టమొదటి బహుమానంగాకాంగ్రెస్ ప్రభుత్వం పేద క్రైస్తవులకు వెయ్యి మందికి నూతన వస్త్రాలు పంపిణీ మరియు క్రిస్మస్ విందు చేయడం జరిగింది.అందులో భాగంగా ఈరోజు కోదాడ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ ఏసయ్య ఆధ్వర్యంలో క్రిస్టియన్ మైనార్టీ కోఆప్షన్ సభ్యులు శ్రీమతి వంటేపాక జానకి ఏసయ్య ముఖ్య అతిథిగా పాల్గొని 25 మంది క్రైస్తవ స్త్రీ పురుషులకు నూతన వస్త్రాలు మరియు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోజస్ స్వరూప్ దీపిక ప్రవళిక సునీత విజయ శ్రీకాంత్ మేరాబి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ వాసవి క్లబ్ సేవలు అభినందనీయం





## అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ ను అభినందించిన పద్మావతి ఉత్తం

**కోదాడ అక్షిత ప్రతినిధి**

వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యములో ఏర్పాటుచేసిన నలభై సిమెంట్ బెంచీలను కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తం పద్మావతి రెడ్డి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు చేతుల మీదుగా ఈరోజు స్థానిక నయనగర్ లో ఇమ్మడి సతీష్ ఇంటి ప్రాంగణములో ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భముగా ఏమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ వృద్దులకు, బాలింతలకు, బాటసారులకు ఈ బెంచెస్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. వాసవి క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి సతీష్ మాట్లాడుతూ కాలనీలలో, దేవాలయాలలో ఇటువంటి బెంచెస్ ఏర్పాటు చేయటం వలనసేదతీరవచ్చుని, ఇటువంటి పెద్ద కార్యక్రమానికి చేయూతనిచ్చిన దాతలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతలుగా నీల సత్యనారాణ, ఇమ్మడి సతీష్ బాబు .ఈ కార్యక్రమం లో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు పందిరి నాగిరెడ్డి పైడిమర్రి సత్తిబాబు పారా సీతయ్య రాయపూడి వెంకటనారాయణ ఓరుగంటి ప్రభాకర్ ఓరుగంటి కిట్టు వాసవి క్లబ్, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, జిల్లా అధికారులు పబ్బా గీత, యాదా రాణి, ఓరుగంటి రమాదేవి, రీజియన్ చైర్మన్ జగిని ప్రసాద్, జోన్ చైర్మన్ చల్లా లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు రంగా కోటి, గుడుగుంట్ల సాయి, కొత్త శ్రీకాంత్, పత్తి నరేందర్, జీఎల్, బండారు శ్రీనివాసరావు, ఓరుగంటి ప్రభాకర్, వెంపటి వెంకటేశ్వర్లు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్‌ల సంయుక్త అధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మాదాపూర్ డివిజన్ పరిధిలో గల సి.ఆర్ ఫౌండేషన్ లో స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీలు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాము. ప్రతి కాలనీకి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 కన్సొలేషన్ ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నామని కొమిరిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేసిన తరువాత సాయిబాబా మరియు రామస్వామి యాదవులు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని, పారిశుధ్యాన్ని, విజ్ఞానాన్ని మేళవించే సనాతన సాంప్రదాయమే ఇంటి ముందు ముగ్గులు వేయడం అని అన్నారు. ఈ ముగ్గులు అనేక రకాలు. ప్రతిరోజు ఇంటి పరిసరాలను పరిశుభ్ర పరిచి, గోమయంతో కళ్ళాపి చల్లి, బియ్యపు పిండితో రకరకాల రంగవల్లులను కళాత్మకంగా మహిళలు తీర్చిదిద్దుతారు. ముఖ్యంగా ధనుర్మాసంలో. ఈ బియ్యపు పిండి తినేందుకు చీమలుచేరి క్రిమి కీటకాలను లోపలికి రాకుండా కాపాడతాయి. అలాగే గోమయం వాసన వలన కూడా విషపూరితమైన కీటకాలు ఇంటి పరిసరాలలోకి రావు. దీని వలన పరిసరాలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా మానవులు ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం కలుగుతుంది. దీనితోపాటు చూడటానికి ఇంటి ముందు అందంగా కన్పిస్తాయి ముగ్గులు. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలకు జరిగే వ్యాయామం వలన అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్య నివేదికలు తెలుపుతున్నాయి అన్నారు. పట్టణీకరణ నేపథ్యంలో అపార్ట్ మెంట్ కల్చర్ బాగా పెరిగిన తరువాత మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలు



కనుమరుగవుతున్న ప్రస్తుత తరుణంలో మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరానికి అందించడానికి మరియు మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా శ్రీమతి కల్పన, శ్రీమతి సరోజ, శ్రీమతి సరస్వతి గార్లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిల్ మల్లేష్, విష్ణు ప్రసాద్, జనార్ధన్ మరియు స్థానిక మహిళా నాయకురాలు శ్రీమతి వాణి సాంబశివరావు, రొటేరియన్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగ్యారంటీల ఫారాలను ప్రభుత్వమే అందజేస్తుంది

## ప్రజలు జిరాక్స్‌ల వద్ద తీసుకున్న ఫారాలు చెల్లవని...!

## మండల స్పెషల్ ఆఫీసర్ వినోద్ కుమార్ వెల్లడించారు...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ అధికారుల ప్రజాప్రతినిధుల సమావేశం బచ్చన్నపేట రైతు వేదికలో ఏర్పాటు చేయగా, మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ, జిరాక్స్ సెంటర్లో లభించే ఫారం చెల్లదని, డిసెంబర్ 28వ తేదీ నుండి జనవరి ఆరో తేదీ వరకు గ్రామాలలో ప్రభుత్వ అధికారులు ప్రజా పాలనలో భాగంగా ఏర్పాటు చేసే కార్యక్రమంలో వారు ఇచ్చే ఫారం నింపి అక్కడే ఇవ్వవలసిందిగా కోరారు. కానీ జిరాక్స్ సెంటర్ నుంచి తీసుకువచ్చే ఫారం ను నింపి ఇచ్చిన తీసుకోబడదని వెల్లడించారు. లబ్ధిదారులు ,ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికవద్దని గ్రామ పంచాయతీల వద్ద ఏర్పాటుచేసిన కౌంటర్ల వద్దనే లభించే ఫారం ను నింపి అక్కడే ఉన్న అధికారులకు అందజేయాలని కోరారు. రేషన్ కార్డ్ పూర్తిగా లేనివారు తెల్ల కాగితంపై వారి వివరాలను రాసి అక్కడ ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్ వద్ద ఇవ్వగలరు అని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రఘురామకృష్ణ, తహసిల్దార్ విశాలక్షి, ఎంపీపీ నాగజ్యోతి, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

# రావుల సుదర్శన్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ధర్మారావు

**వరంగల్ ,అక్షిత బ్యూరో:**

మాజీ కార్పొరేటర్ రావుల సుదర్శన్ పెద్ద కుమారుడు పోలాండ్ దేశంలోగుండె నొప్పితో మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన బిజెపి రాష్ట్రక్రమశిక్షణ సంఘం చైర్మన్, మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు వారి వెంట మాజీ కార్పొరేటర్ మిద్దెల బాబు అశ్వరావుపేట ప్రబారి కార్గిల్ రాంబాబు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన పూజల హరికృష్ణ

**సిద్దిపేట డిసెంబర్ 27 అక్షిత న్యూస్.**

సిద్దిపేట లో నిర్వహించిన పత్రిక సమావేశంలో పూజల హరికృష్ణ మాట్లాడుతూ డిసెంబర్ 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రతి గ్రామాలలో,మండలలో,మున్సిపాలిటీ, పరిధిలో ప్రజా పాలన ప్రారంభం కాబోతుంది.రేపటి నుండి ప్రారంభం అవుతున్న ప్రజ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ప్రభుత్వ పథకాలను అందుకోవాలని సూచించారు.కావున ప్రతి ఒక్క అర్హులు మీ యొక్క గ్రామాలలో,మండలల్లో,మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న ప్రజా పాలన కేంద్రం కి వెళ్లి మీకు కావాల్సిన పథకాలను ఫారం లు నింపి అక్కడ ఉన్న అధికారికి ఇవ్వగలరు అని అన్నారు.ప్రజలకు ఏదైనా సందేశలు ఉంటే ప్రభుత్వనికి ప్రజలకు అనుసంధానం గా వరదిలాగా పనిచేయడానికి అక్కడ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీకు అందుబాటులో ఉంటారు అని తెలియజేశారు అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేణులకు,అభిమానులకు ప్రజ పాలనలో కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు సహాయ పడాలని సూచించారు .ప్రజలకు ఇబ్బంది కలుగకుండా వృదులకు,వికలాంగులకు, మహిళలకు, పురుషులకు, ప్రత్యేక లైన్ లు కేటాయించడం జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలల్లో రెండు పథకాలు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు,చేయూత కింద రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షల బీమా ఇప్పటికే అమలు చెయ్యడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపే మిగతా 4 పథకాలకు సంబంధించిన అప్లికేషనులను రేపటి నుండి ప్రారంభిస్తుంది.ఇలాంటి పథకాలను గూర్చి తెలియక తప్పు తొవ్వ పట్టిస్తున్న %తీం% పార్టీ నాయకులు బురద చల్లలని చూస్తున్నారు. కాబట్టి ప్రజల వల్ల మాటలు నమ్మి మోసపోవద్దు అని అన్నారు.ప్రజల కోసం ప్రజల కష్టం తీర్చడానికి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఉన్నారని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో %జూ఼ఎ఼% కార్యదర్శి గంప మహేందర్,సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి ,కిసాన్ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి , మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ కాలీముద్దీన్ గారు,సీనియర్ నాయకులు,శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు యాదగిరి,సీనియర్ నాయకులు కోడారి మల్లారెడ్డి చందూ భాయ్,వాహబ్,ఆర్షద్,అజ్మత్,మున్నా,సీత బాలు,బైరి శంకర్,ప్రతాప్, వంశీ, పవన్,అజ్మత్,సురేందర్,తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
## తెలంగాణ దిక్సూచి
గురువారం, 28 డిసెంబర్ 2023 | పేజీలు : 8



### బచ్చన్నపేట గ్రామపంచాయతీ ఏర్పాట్లపై తనిఖీ...!



వార్త 6లో

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

లాలా పేట్ మున్సిపల్ గ్రౌండ్‌లో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను లాంఛనంగా ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నేడు తెలంగాణలో వివిధ జిల్లాల్లోని పట్టణ ప్రాంతాల్లో ఈ రోజు ప్రారంభమైంది. తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ హైదరాబాద్‌లోని లాలాపేట్ మున్సిపల్ గ్రౌండ్స్ లో కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమగ్ర సమాచారం అందించే వీడియో వ్యాన్‌ను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా ఉన్న లబ్ధిదారులతో వర్చువల్ గా మాట్లాడారు. లబ్ధిదారులు అందుకుంటున్న అభివృద్ధి ఫలాల పట్ల ఆనందం వ్యక్తం చేశారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా ఇప్పటి వరకు చేరుకోని లబ్ధిదారులను చేరుకొంటున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు చివరి లబ్ధి దారుడికి చేరే వరకు తమ



ప్రయత్నాలు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. సోదరి మణులు కష్ట పడకుండా ఉండాలని పిఎం ఉజ్వల...మిగతా 2లో



## పట్టా భూముల పేరుతో ప్రభుత్వ భూముల ఆక్రమణ అడ్డుకోవాలి...సి పి ఐ

వార్త 8లో



## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

వార్త 8లో



## సందర్శకుల మన్ననలు పొందుతున్న హస్త కళా మేళా

**శేరిలింగంపల్లి : అక్షిత ప్రతినిధి**

మాదాపూర్ లోని శిల్పారామం లో నిర్వహిస్తున్న అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్భంగా చేనేత హస్తకళా మేళాలోని వస్తువులు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సిల్క్, బనారసీ, బెంగళూరు సిల్క్, కలంకారీ కాటన్ మరియు సిల్క్, పైతాని, తంజావూర్ పెయింటింగ్స్, పటచిత్ర పెయింటింగ్స్,మధుబని పెయింటింగ్స్, శ్రీకాళహస్తి చెక్క విగ్రహాలు, తోలు బొమ్మలు, బెడ్ షీట్స్, డ్రెస్ మెటీరియల్స్, చిన్న పిల్లలకి పట్టు లంగాలు, ఫ్రాక్స్ సోఫా కవర్లు, లక్క గాజులు, మట్టి కుండలు, మట్టి పాత్రలు, ఎన్నో హస్తకళా ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. దుర్గేష్ నందిని శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో బ్రహ్మాంజలి, కాలభైరవాష్టకం అంశాలను ప్రదర్శించారు.

## ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణకు సర్వం సిద్ధం



వార్త 2లో



## 29లోగా అభ్యర్థుల ఖర్చుల వివరాలు ఇవ్వాలి

వార్త 2లో



## ప్రజాపాలనకు ఐదు బృందాలు

వార్త 8లో

# ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణకు సర్వం సిద్ధం

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్ ఐఏఎస్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా సర్వం సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ బుధవారం నాడు, తెలిపారు.ఈ సందర్భంగా ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు, నెల్లుట్ల గ్రామపంచాయతీ, బచ్చన్నపేట, జనగామ పట్టణంలో, జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు, అనంతరం రఘునాథపల్లి మండల కేంద్రం, లింగాల గణపురం మండల కేంద్రంలలో జరుగుతున్న సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ,ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణ కోసం నియోజకవర్గానికి మండలానికి గ్రామస్థాయికి ప్రత్యేక అధికారుల నియమించి కార్యక్రమాలు పకడ్బందిగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన అన్నారు.గ్రామాలు, పట్టణంలో దరఖాస్తు తీసుకునేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఆడవారికి, మగవారికి వేరువేరుగా క్యూలైన్లను సిద్ధం చేశామని, దరఖాస్తులు అందజేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టెంట్లు, కుర్చీలు, త్రాగునీరు అన్ని ఏర్పాట్లు చేసామన్నారు.గ్రామాలు, పట్టణంలో ప్రజా పాలన కార్యక్రమంపై ప్రజలకు విస్తృత ప్రచారం కలిగించేందుకు సోషల్ మీడియా, వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)





సుహాసిని, ప్రజా పాలన ప్రత్యేక అధికారులు, వారికి కేటాయించిన నియోజకవర్గ పరిధిలోని సిబ్బందికి ఈరోజు శిక్షణ నిర్వహించడం జరిగిందన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ తెలిపారు.

# 29లోగా అభ్యర్థుల ఖర్చుల వివరాలు ఇవ్వాలి

## ఇంచార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర శాసన సభ సాధారణ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చుల వివరాలు డిసెంబర్ 29 వ తేదీ లోగా సమర్పించాలని ఇంఛార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పోటీ చేసిన అభ్యర్థులు /ఏజెంట్ లకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోటీ చేసిన అభ్యర్థులు /ఏజెంట్‌లు, సహాయ వ్యయ పర్యవేక్షణ అధికారులు, అకౌంటింగ్ టీమ్ ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోటీ చేసిన అభ్యర్థుల ప్రతి రోజూ నిర్వహించిన అకౌంట్స్ రిజిస్టర్లు, క్యాష్ రిజిస్టర్లు, బ్యాంక్ రిజిస్టర్లు,సమగ్ర వివరాలను నియోజకవర్గాల వారిగా సమీక్షించి ఎన్నికలలో వ్యయ ఖర్చుల రీ కన్స లేషన్ పై అవగాహన కలిగించారు. ప్రొఫార్మాలలో నింపే విధానాన్ని సహయ వ్యయ పర్యవేక్షకులు అధికారులు స్వయంగా పర్యవేక్షించాలన్నారు. ఎందుకంటే ఎలక్షన్ కమిషన్ వెబ్సైట్లో ఎన్కోర్ ద్వారా సంబంధిత డాటాను నమోదు చేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి ఆర్. కిరణ్ కుమార్, సహయ వ్యయ పర్యవేక్షణ అధికారులు,అకౌంటింగ్ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



(మొదటి పేజీ తరువాయి)

యోజన ద్వారా వంట గ్యాస్, ఆయుష్మాన్ భారత్ ద్వారా నిరుపేదలకు ఉచితంగా వైద్య సదుపాయం ప్రధాన మంత్రి కల్పించారన్నారు. ఎలాంటి గ్యారంటీ లేకుండా బ్యాంక్ లోన్స్ ఇవ్వడం జరిగిందని, సమాజం లోని అన్ని వర్గాలను మదిలో ఉంచుకొని ప్రధానమంత్రి పని చేస్తున్నారని అన్నారు. 2025 సంవత్సరం లో గా టీబీ ముక్త్ భారత్ కోసం ప్రధాని సంకల్పించారని అన్నారు. వృత్తి రీత్యా వైద్యురాలు అయిన తాను ఈ విషయం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పథకాల ఫలాలను ప్రజలకు చేరవేసేందుకు, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఈ యాత్ర సమాజంలోని చిట్టచివరి వ్యక్తికి చేరుతుందన్నారు. ముఖ్యంగా పీఎం ఆవాస్ యోజన, అటల్ పెన్షన్ యోజన, ఎంజీఎన్ఆర్ఈజీఏ, వడ్డీ లేని రుణాలు, వ్యవసాయ సంబంధిత పథకాలపై ఈ ఆడియో విజువల్ వ్యాన్లు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయి. తెలంగాణలో ఈ యాత్ర 2024 జనవరి 25 వరకు కొనసాగనుందని గవర్నర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు 100 శాతం అందచేయడమే సంకల్ప్ యాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. స్వచ్ఛ భారత్ అభియాన్, పీఎం ఉజ్వల యోజన, పీఎం గరీబ్ కల్యాణ్ యోజన వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరువ చేయడం, అవగాహన కల్పించడంపై ఈ యాత్ర దృష్టి సారిస్తుందని పేర్కొన్నారు.అంతకు ముందు కేంద్ర ప్రభుత్వ సమాచారంతో కూడిన ఐఈసీ మెటిరియల్‌ను గవర్నర్ ఆవిష్కరించారు. లాలాపేట్ మున్సిపల్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన వివిధ కేంద్ర ప్రభుత్వ స్టాళ్లను గవర్నర్ సందర్శించారు.కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పథకాల లబ్ధిదారులను చేరనుంది. జనవరి 25, 2024 వరకు తెలంగాణలో ఈ యాత్ర సాగనుంది. భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా నవంబర్ 15న జార?ండ్ నుంచి మల్టీమీడియా వీడియో వ్యాన్లను జెండా ఊపి ప్రధాని నరేంద్ర మోదీ ఈ వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించారు.

# ప్రజా పాలన కార్యక్రమానికి నోడల్ అధికారుల నియామకం

**హైదరాబాద్**

: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఐఏఎస్ అధికారులను నోడల్ అధికారులుగా నియమిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులను జారీ చేశారు. ఉమ్మడి జిల్లాల వారిగా నోడల్ అధికారులను నియమించారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 06 వరకు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఉమ్మడి జిల్లాల వారిగా నోడల్ అధికారులు గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. హైదరాబాద్ -కె.నిర్మల, రంగారెడ్డి-ఇ.శ్రీధర్, వరంగల్ -వాకాటి కరుణ, కరీంనగర్- శ్రీదేవసేన, మహబూబ్ నగర్ టి.కె.శ్రీదేవి, ఖమ్మం-ఎం.రఘునందన్ రావు, మెదక్. ఎస్.సంగీత, ఆదిలాబాద్ %--% ఎం. ప్రశాంతి, నల్గొండ ఆర్. వి.కర్ణన్, నిజామాబాద్ క్రిస్టినాను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

# క్రీడలతో మానసిక ఉల్లాసం





## సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు



**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

మండల కేంద్రంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో బుధవారం యూత్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. క్రికెట్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పుట్టల ఇమ్మానుయేల్ క్రీడాకారులను పరిచయం చేసుకొనగా దైద జాన్సన్ టాస్ వేసి పోటీలు ప్రారంభించారు. పోటీల్లో మొత్తం నాలుగు టీములు పాల్గొనగా ప్రథమ బహుమతిని దైద విజయ్ కుమార్ టీం కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబిసి ఆడిటర్ మాతంగి అశోక్ కుమార్, ఎంపైర్ గా మాతంగి అనిల్ కుమార్, పుట్టల విజయ్ కుమార్, తర్రి రాకేష్, మాతంగి సందీప్ తో పాటు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా ప్రజాపాలన వార్డు సభలు

## మున్సిపల్ చైర్మన్ భార్గవ్






**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రజాపాలన వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ భార్గవ్ అన్నారు. బుధవారం మున్సిపల్ సమావేశ మందిరంలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమం ఈనెల 28 నుంచి 6 జనవరి 2024 వరకు నిర్వహించనున్నారని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వార్డు సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించే వార్డు ఆఫీసర్లు, సూపర్వైజర్ ల సమావేశంలో చైర్మన్ భార్గవ్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరి ంచాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ రావు, మెప్మా జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, ఎంఈ సాయిలక్ష్మి, ఏఈ ఆసిం బాబా, వార్డు ఆఫీసర్లు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగరంలోని ఖరీదైన కారులో ఒక్కసారిగా మంటలు

**బంజారా హిల్స్**

నగరంలోని సెక్రటేరియట్ వెనుక మింట్ కాంపౌండ్లో మంగళవారం ఓ కారులో ప్రయాణిస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చోటుచేసుకుని దట్టమైన పొగలు కక్కుతున్న సమయంలో మంటలు చుట్టూ ముట్టి పూర్తిగా కాలిపోయిన కారు నగరంలోని మింట్ కాంపౌండ్ లో రోడ్డుపై వెళ్తున్న ఓ బీఎండబ్ల్యూ కార్లో మంటలు (%దీవీఔ ఝుతీ ఏఱ్ఎష్ట్రవం టఱతీవ%) చెలరేగాయి. మంటల్ని గమనించిన డ్రైవర్ వెంటనే కారు నిలిపివేసి బయటకు వచ్చేశాడు. కొంత సమయానికే బీఎండబ్ల్యూ కారు మంటల్లో దగ్ధమైంది. నిమిషాల వ్యవధిలో కారు మొత్తం మంటలు వ్యాపించడంతో వాహనం కాలిపోయింది. అయితే ఒక్కసారిగా కారులో మంటలు చెలరేగడంతో వాహనం ఎక్కడ పేలిపోతుందోనని అటుగా వెళ్తున్న వారు భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న జీహెచ్ఎంసీ వాటర్ ట్యాంకర్, అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకునే లోపే వాహనం దగ్ధమైపోయింది. కారు నడుపుతున్న బయటకు రావడంతో అతడికి ఎలాంటి గాయాలు కాకుండా సురక్షితంగా ప్రమాదం నుంచి బయటపడ్డారు. పోలీసులు మింట్ కాంపౌండ్ వద్దకు చేరుకుని మంటల్లో కాలిపోయిన కారును పరిశీలిస్తున్నారు. సాధారణంగా వేసవి కాలంలో ఇంజిన్ మరింత వేడెక్కిన సందర్భాలలో బైక్స్, కార్లలో మంటలు చెలరేగడం తెలిసిందే. కానీ ఈ మధ్య శీతాకాలంలో వాహనాలు అగ్ని ప్రమాదాలకు గురవుతున్నాయి. అపార్ట్ మెంట్లు, ఇళ్లోనూ అగ్ని ప్రమాద ఘటనలు హైదరాబాద్ లో ఈ మధ్య కాలంలో అధికమవుతున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# 2024 నూతన సంవత్సర వేడుకలు సైబరాబాద్ పోలీసుల ఆంక్షలు ఇవే

హైదరాబాద్: 2024 నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి సైబరాబాద్ పోలీసులు ఆంక్షలు విధించారు. ఎవరికీ ఇబ్బందులు కలగకుండా న్యూఇయర్ వేడుకలు జరుపుకోవాలని సైబరాబాద్ పోలీసులు సూచించారు. ఈ నెల 31వ తేదీ రాత్రి పది గంటల నుంచి జనవరి 1 తేదీ వేకువజామున ఐదు గంటల వరకు ఔటర్ రింగ్ రోడ్డు, పీవీ ఎక్స్‌ప్రెస్ వే వంతెనను మూసివేస్తున్నట్లు తెలిపారు. కేవలం విమానాశ్రయాలకు వెళ్లే వాహనాలకు మాత్రమే అనుమతించనున్నట్లు వెల్లడించారు.శిల్ప లేఅవుట్, గచ్చిబౌలి, బయో డైవర్సిటీ, షేక్ పేట, మైండ్ స్పేస్, సైబర్ టవర్, ఫోరమ్ మాల్, జేఎన్టీయూ, ఖైత్లాపూర్, బాలానగర్ ఫ్లై ఓవర్లతో పాటు దుర్గం చెరువు తీగల వంతెనలను 31వ తేదీ రాత్రి పదకొండు గంటల నుంచి ఒకటో తారీఖు ఉదయం ఐదు గంటల వరకు మూసివేస్తున్నట్లు వెల్లడించారు. క్యాబ్, ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మిర్యాలగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు గుండెపోటుతో హఠాన్మరణం











**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్రా కోటేశ్వరరావు విష్ణు మంగళవారం అర్ధరాత్రి గుండెపోటుకు గురై బుధవారం తెల్లవారు జామున ఆకస్మికంగా మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు కుడి భుజంగా ఉండి, అందరితో కలగోలుపుగా ఉండే కుర్ర విష్ణు మంగళవారం రాత్రి అనారోగ్యానికి గురై శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడటంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన పట్టణంలోని ప్రధాన ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చికిత్స ప్రారంభించినప్పటికీ గుండెపోటుతో మృత్యువాత పడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన భార్య మునిసిపల్ కౌన్సిలర్ చైతన్య? ఒక కుమార్తె అమెరికాలో ఉన్నారు. గురువారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు బంధువులు తెలిపారు.

**పలువురు ప్రముఖుల సంతాపం......**

మిర్యాలగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు పార్థీవదేహాన్ని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ జెడ్పీ చైర్మన్ సిడి రవికుమార్, ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, పింజం శ్రీధర్, ముక్కపాటి వెంకటేశ్వరరావు, నల్లమోతు చైతన్య, గుడిపాటి సైదులు బాబు, మునిసిపల్ కౌన్సిలర్లు, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు తెలిపారు.

# పకడ్బందీగా ప్రజా పాలన

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 28 నుంచి 6 జనవరి వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి, ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరు తీసుకు రావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. బుధవారం మిర్యాలగూడ మండల పరిషత్ ఆవరణలోని రైతు వేదికలో మిర్యాలగూడ ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ 5 గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజల నుండి తీసుకునే సమయంలో మార్గ నిర్దేశం చేయాలని కోరారు. ప్రణాళిక బద్ధంగా దరఖాస్తులను స్వీకరించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి పేదవాడికి చేరాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న 6 గ్యారంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వార్డులలో గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించడంతోపాటు 6 జనవరి వరకు ఆయా ప్రత్యేక కేంద్రాలలో దరఖాస్తు స్వీకరించాలన్నారు. వృద్ధులకు వికలాంగులకు ప్రత్యేక కౌంటర్ ద్వారా దరఖాస్తులను స్వీకరించాలని డివ్యాంగులు మహిళలకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తులను తీసుకోవాలన్నారు. దరఖాస్తులను స్వీకరించే చోట అన్ని సదుపాయాలను కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటగిరి, ప్రజా పాలన ప్రత్యేక అధికారులు డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, బొల్లారం బిక్షపతి, మాక్బూల్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచంద్రరావు, వివిధ మండలాల ఎంపీడీవోలు మసూద్ షరీఫ్, కృష్ణమూర్తి, జాణయ్య, పిఆర్ ఏఈ చిల్లంచర్ల ఆదినారాయణ ఎంఈఓ ఎం.బాలాజీ నాయక్, వివిధ శాఖల అధికారులు మండల కార్యాలయ సూపరింటెండెంట్ కర్ణాకర్ రావు, ఎంపీవో వీరారెడ్డి, సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.









# ప్రజాపాలనకు శ్రీకారం

## అభయహస్తం ఆరు గ్యారంటీలకు దరఖాస్తుల స్వీకరణ




**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేరువగాపరిపాలన అందించేందుకు ఈనెల 28వ నుండి జనవరి 6 తారీకు వరకు ప్రజాపాలన అభయహస్త ంఆరు గ్యారంటీల అమలుకు ప్రజలనుంచి దరఖాస్తులు స్వీకరించేందుకుప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేములపల్లి తాహాసిల్దార్ శ్రీనివాసశర్మ, ఎంపీడీఓ అవీరెండ్ల జానయ్య నేతృత్వంలో బుధవారంమండల కేంద్రంలో అధికారులతో అవగాహనసమావేశంనిర్వహించారు.వేములపల్లి మండలం లోని12 గ్రామపంచాయతీ ప్రజాపాలన అభయ హస్తంఆరు గ్యారంటీల అమలుకు ప్రజల నుంచిదరఖాస్తులు స్వీకరించేందుకువీలుగారెండుబృందాలుగాపర్యటించడానికిఅధికారులు సమయ త్తమయ్యారు. ఈనెల 28 అన్నపురెడ్డిగూడెం, తిమ్మారెడ్డి గూడెం 29 మంగాపురం, బుగ్గబా యిగూడెం 30 రావులపెంట , కామేపల్లి జనవరి 2 మొల్కపట్నం, ఆమనగల్లు ,3 లక్ష్మీదేవి గూడెం, సల్కునూరు 4 శెట్టిపాలెం , వేములపల్లి గ్రామ పంచాయితీలలో అధికారులు పర్యటించి ప్రజల నుంచి దరఖాస్తులుస్వీకరించేందుకు ఖరారుచేశారు. ఈసందర్బంగాతాహసీల్దార్ శ్రీనివాసశర్మ, ఎంపీడీఓ అవిరేండ్ల జానయ్య లు మాట్లాడుతూ ప్రజాపాలన అభయహస్తం ఆరుగ్యారంటీల అమలుకు అర్హులైన లబ్దిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమాన్ని మండల ప్రజలుసద్విని యోగం చేసుకోవాలన్నారు. ఆరుగ్యారంటీలైన మహాలక్ష్మి పథకం,రైతుభరోసా, గృహజ్యోతి పథకం,ఇందిరమ్మఇండ్లపథకం,చేయూతపథకాలకుఅర్హులైనప్రతిఒక్కరూదరఖాస్తుచేసుకోవడానికి గ్రామాలకు కేటాయించిన రెవెన్యూ సిబ్బంది ప్రజలకు ఉదయం ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటారని వారు తెలిపారు.

## ప్రజా పాలన విజయవంతం చేయడానికి సహకరించాలి



**అక్షిత, చిట్యాల :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న అభయ హస్తం ఆరు గ్యారెంటీ పథకాల అమలు కార్యక్రమంలో భాగంగా 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించ తలపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని మునిసిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అభయ హస్తం కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి , రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గుహజ్యోతి, చేయూత వంటి పథకాల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన దరఖాస్తు ఫారాలను వార్డుల వారిగా సంబంధిత అధికారులు, సిబ్బంది ఇంటింటికి తిరిగి అందివ్వాలని అన్నారు. దరఖాస్తులను పూరించి వార్డుల వారిగా ఏర్పాటుచేసిన ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు..

# ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి...!

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

డిసెంబర్ 28 వ తేదీ నుండి జనవరి 6వ తేది వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టత్మకంగా ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజా పాలన ఇది కాంగ్రెస్ పాలన అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, యువ వికాసం పథకాల అమలుకు గ్రామాలలో గ్రామపంచాయతీ ఆవరణలో, పట్టణాలలో వార్డులలో ప్రభుత్వ అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిటిసి ఎండి మసూద్, సర్పంచ్ మేకల కవిత రాజు, నాయకులు అల్వాల ఎల్లయ్య, చంద్రమౌళి, బుర్ర బాలమణి, పాల్గొన్నారు.



## ప్రగతిపథం సకలజనహితం మన ప్రజా ప్రభుత్వం

### ఎంపీపీ సునీత-కృపయ్య

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**



కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం కొలువైన నెలరోజులలోపునే అభయహస్తం ఆరుగ్యారెంటీల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వేములపల్లి ఎంపిపి పుట్టల సునీతకృపయ్య అన్నారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఇతర రాష్ట్రమంత్రుల చేతుల మీదుగా డిసెంబర్ 28న 'ప్రజాపాలన' కార్యక్రమం ప్రారంభం అవుతుందని డిసెం బర్ 28 , 2023 నుండి 6 జనవరి, 2024 వరకు ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాల లబ్ధి కొరకు ఈ 'ప్రజాపాలన' కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవచ్చునని ఆమె తెలిపారు. మండల ప్రజలు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్నివదులుకొకుండా అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

## భవిత కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఇఓ బిక్షపతి

### ఎస్ఎస్సిలో మెరుగైన ఫలితాల సాధనకు ప్రత్యేక తరగతులు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండల పరిషత్ ఆవరణలోని భవిత కేంద్రాన్ని నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బి. బిక్షపతి బుధవారం తనిఖీ చేశారు. కేంద్రంలో మానసిక, శారీరక వికలాంగులకు బోధన, ఫిజియోథెరపీ చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో దివ్యాంగుల హాజరు రిజిస్టర్, తదితర రికార్డులను పరిశీలించారు. జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో దివ్యాంగులను గుర్తించి భవిత కేంద్రాన్ని ఏర్పాటు చేసి దివ్యాంగులకు సేవా, విద్య, ఫిజియోథెరపీ, మధ్యాహ్నం భోజనం అందిస్తున్నామని తెలిపారు. దివ్యాంగులు కూడ సామాన్యులుగా జీవించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. వచ్చే మార్చి నెలలో జరిగే పదో తరగతి పరీక్షల్లో లక్ష్య పథకం కింద మెరుగైన ఫలితాల సాధన కోసం విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు, స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. పరీక్ష రెండు ఉన్నదన్న ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు ప్రత్యేక స్టడీ మెటీరియల్ అందిస్తున్నామని ఆయన అన్నారు. జిల్లాలో పదో తరగతి పరీక్షల్లో సుమారు 20, 000మంది రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు హజరు కానున్నారని ఆయన అన్నారు. 240 మంది విద్యార్థులకు ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి, జిల్లాలో మొత్తం 107 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆయన వెంట ఎంఈఓ ఎం. బాలాజీనాయక్ ఉన్నారు.



# బచ్చన్నపేట గ్రామపంచాయతీ ఏర్పాట్లపై తనిఖీ...!

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణ లో భాగంగా బచ్చన్నపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం నిర్వహించే ప్రజా పాలన ఆరుగ్యారంటీలపై జరుగు కార్యక్రమాలను అదనపు కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామపంచాయతీ, బచ్చన్న పేటలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణ కోసం నియోజకవర్గానికి మండలానికి గ్రామస్థాయికి ప్రత్యేక అధికారుల నియమించి కార్యక్రమాలు పకడ్బందిగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన అన్నారు. గ్రామాలు, పట్టణంలో దరఖాస్తు తీసుకునేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఆడవారికి, మగవారికి వేరువేరుగా క్యూలైన్లను సిద్ధం చేశామని, దరఖాస్తులు అందజేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టెంట్లు, కుర్చీలు, త్రాగునీరు అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. గ్రామాలు, పట్టణంలో ప్రజా పాలన కార్యక్రమంపై ప్రజలకు విస్తృత ప్రచారం కలిగించేందుకు సోషల్ మీడియా, వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వినోద్ కుమార్, బచ్చన్నపేట తాసిల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ కుల పెద్ద (సదర్) గా రామగళ్ళ నాగరాజు ఎన్నిక



**చేర్యాల,డిసెంబర్ 27 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణ పట్టణంలోని స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బుధవారం మాదిగ కుల సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేసి కుల పెద్దల సమక్షంలో,చేర్యాల మాదిగ కుల సంఘం పెద్దమనిషిగా రామగళ్ళ నాగరాజును ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ కుల పెద్దలు ముస్త్యాల బాల నరసయ్య, ముస్త్యల కిష్టయ్య, భుమిగారి ప్రభాకర్, మల్లిగారి నర్సింహులు, భుమిగారి సంజీవులు, మల్లిగారి యాదగిరి, మల్లిగరి సూరయ్య, కోమ్ము నర్సయ్య, మూస్త్యాల మల్లయ్య, కర్రోళ్ళ నవజీవన్,భుమిగారి రాజేందర్, మరియు దామోదర, జుకయ్య, నవీన్, రాజేష్, నర్సయ్య, దేవయ్య, మహేందర్, రమేష్, రాజు, బిక్షపతి, కిషోర్, మల్లేశం, వరున్ పాల్గొన్నారు.

# ప్రజా పాలనపై అవగాహన కార్యక్రమం





## ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు

## సమన్వయంతో పని చేయాలి

## మండల ప్రత్యేక అధికారి బిక్షపతి

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన అవగాహన సదస్సు కార్యక్రమము మండల ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు అధ్యక్షతన నిర్వహించరూ అనంతరం ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల హామీలో భాగంగా ఆరు గ్యారంటీలు మాహలక్ష్మీ, రైతు భరోసా గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు చేయూత పథకం అందించాలని ఉద్దేశంతో అన్ని గ్రామాల నుండి లబ్ధిదారుల దరఖాస్తులు స్వీకరించుటకు గురువారం నుంచి జనవరి ఆరో తారీకు వరకు మండలంలో షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది కాబట్టి అధికారులందరూ ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి ఒక్క లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని పిలుపునిచ్చారు నూతన రేషన్ కార్డులు చేయూత పెన్షన్లు ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని ప్రభుత్వాన్ని కోరారు మండలంలో అన్ని గ్రామాలలో ఎక్కడ కూడ దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దరఖాస్తులను సమర్పించే సమయంలో వారికి తగు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డిఈఓ బిక్షపతి, మండల ఎంపీడీవో దండ జితేందర్ రెడ్డి,ఎంపీ ఓ రవికుమార్,వ్యవసాయ అధికారి సైదా నాయక్,మండల ఆర్ఐ అక్తర్ అలీ,ఏ ఆర్ ఐ రేణుక,అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు మరియు అన్ని గ్రామాల అధికారులు పాల్గొనడం జరిగింది.

# ఏఐసిసి నాయకులని కలిసిన యువజన కాంగ్రెస్ నాయకుడు మధుగాని దుర్గ

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మధుగాని దుర్గ నిన్న ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయం నందు ఏ ఐసిసి మెంబర్ రాహుల్ గాంధీ సలహాదారులు కొప్పుల రాజుని మర్యాధపుర్వకంగా కలిసి పుష్ప గుచ్చము అందించి శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం మదుగాని దుర్గా మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన ఎన్నికల గురించి ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో జరిగిన ఎన్నికల గురించి సవివరంగా చర్చించారని కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లోని సంక్షేమ పథకాలను ప్రజా పాలన ప్రోగ్రాం ద్వారా ప్రజలందరికి అందే విధంగా చూడాలని కొప్పుల రాజు సుచించారని తెలిపారు.

# ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి..... బిక్షపతి

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

అభ్యసన సామర్థ్యాలు తరగతి వారీగా వచ్చే విధముగా ఉపాధ్యాయులు బాధ్యతలు వహించాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు వివరాల్లోకి వెళితే నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం ప్రాథమిక పాఠశాల అభంగాపురం ను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల అభీషణ సామర్థ్యాలను పరీక్షించి అసహనం వ్యక్తం చేశారు తొలిమెట్టు కార్యక్రమం ఆధారంగా విద్యార్థులు తరగతి వారి సామర్థ్యాలు కలిగి ఉండే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కనబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రోజువారీగా ఉపాధ్యాయ డైరీలు అభ్యసన సామాగ్రి అభ్యసన కృత్యాలు అందుబాటులో ఉంచాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నిత్యం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కావ్య హాస్పిటల్స్ డా.కావ్యచంద్ కి జాతీయ స్థాయ పురస్కారం

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



వైద్యరంగంలో ఎండోక్రినాలజీమధుమేహం జనరల్ మెడిసిన్ క్రిటికల్ కేర్ విభాగాల్లో అందిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా అత్యాధునిక వైద్య సేవలుకు కాను బిజినెస్ మింట్ వారు ప్రకటించిన వారి జాతీయ అవార్డు లలో కావ్య హాస్పిటల్స్ ఖమ్మం సిఈవో డా.కావ్యచంద్ యలమూడి కి ఉమెన్ ఆఫ్ 2023 అవార్డు – జాతీయ స్థాయ పురస్కారం లభించింది. భారతదేశం అంతటా ఈ అవార్డుకు 14 మంది మహిళలు ఎంపిక కావటం మెచ్చుకోదగిన విషయం. ఈ కార్యక్రమంలో కావ్య హాస్పిటల్స్ చైర్మన్ రవీందర్ యలమూడి ప్రసూన పారుపల్లి మరియు సిబ్బంది పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# ఆస్తి తగాదాలే...యువకుని హత్యకు కారణం... డీఎస్పీ సిహెచ్ నాగేందర్.





**అదిలాబాద్/ అక్షిత బ్యూరో**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రం లో నిన్న జరిగిన యువకుని దారుణ హత్యకు ఆస్తి తగాదాలే ప్రధాన కారణమని, మృతుడు, మృతుని తండ్రి, హత్య చేసిన వ్యక్తులు సంబంధికులేనని...తమకు రావాల్సిన భూమిని...మృతుడు పెన్షన్ పథకం దరఖాస్తు ఫారం అని తమ తల్లి సంతకం తీసుకున్నాడని తన పేరు పై చేసుకున్నాడని ,కుల పెద్దల సమక్షంలో కూడా2, 3, సార్లు పంచాయతీ పెట్టడం,హత్యకు పాల్పడిన వారు చేనులో వేసిన షెడ్ మృతుడు, మృతుని తండ్రి కూల్చివేసిన నుండి..వీరిని హత్య చేయాలని పగ పెంచుకుని నిన్న (మంగళ వారం) ఉదయం 10 గంటలకు ఒంటరిగా ఉన్న ఈశ్వర్ పై దాడి చేయగా అయన తప్పించుకుని పి.హెచ్.సి వైపు పరుగుపెట్టగా పట్టుకుని గొడ్డలి,కత్తి,సుత్తె తో దారుణం గా హత్య చేసి పరారయ్యారు అని,ఇచ్చోడ సీఐ చంద్ర శేఖర్ తమ ఇచ్చోడ,సిరికొండ, నేరడి గొండ,గుడి హత్నూర్ ఎస్. ఐ.ల బృందం తో హంతకులను చాకచక్యం గా పట్టుకోవడం జరిగిందని వీరిని ఈరోజు రిమాండ్ కు పంపించడం జరుగుతుంది అని ఉట్నూర్ డి.ఎస్.పి. సిహెచ్ నాగేందర్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఇచ్చోడ ఎస్. ఐ నరేష్ కుమార్, నేరడి గొండ ఎస్. ఐ ఎస్సై సాయన్న, సిరికొండ ఎస్సై శ్రీకాంత్, గుడిహాత్నూర్ ఎస్సై ఇమ్రాన్,లు పాల్గొన్నారు.

# ప్రజా పాలనా కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులకు భాగస్వామ్యం కల్పించాలి

### -ఖమ్మం నగర టిడిపి అధ్యక్షులు వడ్డెం విజయ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



తెలంగాణ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు నిర్ణయం మేరకు ఎన్నికైన ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి కి వారి క్యాబినెట్ లో ఉన్న మంత్రులకు ముఖ్యంగా మన ఖమ్మం జిల్లాలోని మంత్రులు మల్లు భట్టి విక్రమార్క కి తుమ్మల నాగేశ్వరావుకి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఖమ్మం తెలుగుదేశం పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఖమ్మం నగర టిడిపి అధ్యక్షులు వడ్డెం విజయ్ తెలిపారు.ఈనెల 28 నుంచి జరగబోవు ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం చేపడుతున్నా ప్రజా పాలన కార్యక్రమం లో భాగంగా గ్రామ స్థాయిలో మండల స్థాయిలో నగర స్థాయిలో జరుపుటకు నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకుల కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుని ఈ ప్రజా అభిప్రాయ సేకరణలో మమ్మల్ని కూడా భాగస్వామ్యలని చేయగలరని విన్నపం అప్పుడే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు పార్టీ ముఖ్య నాయకులు ఓపికతో అందరి సమస్యలు విని ఆచరణలో పెడితేనే వారికి సరైన న్యాయం జరుగుతుంద న్నారు. ప్రజలకు మంచి జరిగే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుంది అన్న ఎన్టీఆర్ ఆశ కూడా బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వాలు పెద్దపీట వేయలన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమ ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫోటో ఉండాలని స్పెషల్ ఆఫీసర్ కు వినతి



**చేర్యాల,డిసెంబర్ 27 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలో అన్ని గ్రామాలలో నేటి నుండి జరిగేప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో గౌరవప్రదంగా ప్రోటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే ఫోటో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు మరియు మండల స్పెషల్ ఆఫీసర్ ఏపీ డి ఓబులేష్ కి వినతి పత్రం అందించిన స్థానిక మండల ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ మరియు ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నేటి నుండి ప్రారంభించే ప్రజా పాలన కార్యక్రమంలో ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫోటో లేదన్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ఎమ్మెల్యే ఫోటో కచ్చితంగా వేయాలని ప్రభుత్వాన్ని,జిల్లా కలెక్టర్ ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారికంగా ఎటువంటి కార్యక్రమం చేసిన పార్టీలకు అతీతంగా ప్రోటోకాల్ నియమాలను పాటిస్తూ అందరి ఫోటోలు వేసి గౌరవించుకునే వారన్నారు. కావున ఎమ్మెల్యే ఫోటోలు లేకుండా ఫ్లెక్సీ ఏర్పాటు చేయకూడదని కలెక్టర్ కు కు మరియు మండల స్పెషల్ ఆఫీసర్ ఓబులేష్ కి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తో పాటు ఆ గ్రామాల సర్పంచులు, పాల్గొన్నారు.

# మల్లు భట్టి విక్రమార్క తోనే మధిర నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

### -ప్రజా పాలనను ప్రజలు విజయవంతం చేయాలి

### -కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



గత బరాస ప్రభుత్వంలో పదేళ్లు నియోజకవర్గ అభివృద్ధి జరగలేదని స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తోనే మధిర నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్ళ పాటి బాబురావు తెలిపారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 28 నుండి జనవరి ఆరో తేదీ వరకు నిర్వహించే ప్రజా పాలన గ్రామసభలను ప్రజలు విజయవంతం చేయాలని ప్రజల కు విజ్ఞప్తి చేశారు.నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపరిచే దశలో ప్రజా పాలన గ్రామసభలను ఏర్పాటు చేసిందన్నారు.ఈ సభల ద్వారా ప్రజల గృహలక్ష్మి ఇందిరమ్మ ఇల్లు ఇలా ఆరు పథకాలు దరఖాస్తులను గ్రామ సభల ద్వారా అధికారులకు అందజేయా లన్నారు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని ప్రజాపాలన గ్రామసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# బేకరీ ఉత్పత్తులపై శిక్షణ కార్యక్రమం.

### కృషి విజ్ఞాన కేంద్రం - గడ్డిపల్లి.

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**




ఈ రోజు గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో 3రోజుల శిక్షణా కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. షెడ్యూల్డ్ కులాల ఉపప్రణాళికలో భాగంగా షెడ్యూల్డ్ కులాలకు చెందిన మహిళలకు నిర్వహించిన చిరుదాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారి పై 3 రోజుల శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో గృహ విజ్ఞాన శాస్త్రవేత్త శ్రీమతి ఎన్. సుగంధి చిరుధాన్యాల యొక్క ప్రాముఖ్యతను వాటి ఉపయోగాలను తెలియజేసి, వాటితో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ విధానం లో చిరుధాన్యాలు అయిన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు మొదలైన వాటితో చేసుకొదగు బేకరి ఉత్పత్తుల పై ప్రాక్టికల్ సెషన్ నిర్వహించినట్టు తెలిపారు. కేవికే ఇంఛార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి. నరేష్ మాట్లాడుతూ మహిళలు బేకరి ఉత్పత్తులను తయారు చేసుకుని మార్కేటింగ్ చేసుకోవడం ద్వారా ఉపాధి కల్గించుకోవచ్చని తెలియజేశారు. ఈ రోజు కార్యక్రమంలో చిరుధాన్యాలతో బేకరి ఉత్పత్తులు అయిన కేక్, బిస్కెట్స్ మహిళలు నేర్చుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు ఏ.ఆదర్శ్ ల తొ పాటు సూర్యాపేట , మిర్యాలగూడ, నేరెడుచర్ల, మరియు కల్మల్ చెర్వు గ్రామాల నుంచి 25 మంది యువతులు పాల్గొన్నారు.



# పట్టా భూముల పేరుతో ప్రభుత్వ భూముల ఆక్రమణ అడ్డుకోవాలి...సి పి ఐ

**మునుగోడు ,అక్షిత ప్రతినిధి:**

మునుగోడు పట్టణంలో పట్టా భూముల పేరుతో ప్రభుత్వ భూములను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోల్గూరినరసింహ మండల కార్యదర్శి చాపల శ్రీను లు డిమాండ్ చేశారు బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో ఈ మేరకు డిప్యూటీ తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు చౌటుప్పల్ రోడ్డులోని సర్వేనెంబర్ 336 ,37 సర్వే నెంబర్ల లో పట్టా పేరుతో ప్రభుత్వ భూమిని ఆక్రమించడంతోపాటు పలు ఫిర్యాదులున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు దౌర్జన్యంగా యదేచ్ఛగా పనులు చేస్తున్నారని తెలిపారు ,మునుగోడు పెద్దవాగు ఆనుకొని ఉన్న ఈ సర్వే నెంబర్ల లో వెంచర్ల నెలకొల్పి లక్షల రూపాయలు దండుకోవాలని చూస్తున్నారని అన్నారు భారీ వరదలు , కుంభ వృష్టి వర్షాలు కురిసినప్పుడు ఈ ప్రాంతం పూర్తిగా వర్దలతో కొట్టుకుపోయే ప్రమాదం ఉందని దీని కారణంగా ప్రజల ప్రాణాలు ,ఆస్తి నష్టం పెద్ద ఎత్తున సంభవించే ప్రమాదం ఉందని దీని దృష్టిలో ఉంచుకొని అధికారులు 336 337 సర్వే నెంబర్లలో నాలా కన్వెన్షన్ గాని డిటిసిపి అనుమతులను ఇవ్వవద్దని కోరారు పెద్దవాగు హద్దులను గుర్తించి దాని కి సంబంధించిన బఫర్ జోన్ కూడా తేల్చాలని కోరారు ఫిర్యాదు ఇచ్చిన వారిలో మాజీ జెడ్పిటిసి కోసుకొండ లింగయ్య ,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి వెంకటేశ్వర్లు బీసీ సంఘం జిల్లా నాయకులు కైలాస్ మండల కార్యవర్గ సభ్యులు దుబ్బ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టీ.ఎస్. యు.టి.ఎఫ్ కీలక భూమిక పోషిస్తుంది

**- టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ**



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాంపల్లి మండల మహాసభ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లి మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ అధ్యక్షతన నిర్వహించగా ఈ మండల మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి గేర నర్సింహ కే కృష్ణారెడ్డి కే యాదగిరి హాజరైనారు. ఈ సందర్భంగా గెర నరసింహ మాట్లాడుతూ ఇటీవల ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సి.పి.ఎస్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేసి, ఓ.పి.ఎస్ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ద రించాలని అర్ధాంతరంగా ఆగిపోయిన ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు వెంటనే చేపట్టాలని పెండింగ్లో ఉన్న 3 డీ.ఏ లను వెంటనే విడుదల చేయాలనిమోడల్ స్కూల్ టీచర్ల బదిలీలు పదోన్నతుల చేయాలని కస్తూరిబా గాంధీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వర్తింపజేయాలని పాఠశాలలకు స్కావెంజర్లు స్వీపర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం 2023 -24 విద్యా సంవత్సరంనకు గాను నూతన మండల కమిటీని ఎన్నికల అధికారి గేర నర్సింహ సమక్షంలో ఎన్నికల పరిశీలకులుగా కె. యాదగిరి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా సిలువేరు నారాయణ ప్రధాన కార్యదర్శిగా జంపాల అనిల్ కుమార్ ఉపాధ్యక్షులుగా పున్న కృష్ణయ్య మహిళా ఉపాధ్యక్షులుగా శ్రీమతి కృష్ణవేణి కోశాధికారిగా రవి ని, కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ గా భూతం శ్రీనివాస్ ను వివిధ కమిటీల కన్వీనర్లను ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

## కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుముల తిరుపతిరెడ్డి

## ప్రజలకు జవాబుదారీతనం గా ఉండటం మన అందరి బాధ్యత

## దూర ప్రాంతాల్లో ఉన్నవారికి అందరికీ సమాచారం అందించండి

## అవినీతికి తావులేకుండా పని చేయాలి

## రేషన్ కార్డు అవసరం లేదు ఆధార్ కార్డుతో దరఖాస్తు చేసుకోవచ్చు

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం లో భాగంగా ఈ నెల 28 నుంచి జనవరి 06 వరకు గ్రామ సభల ద్వారా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.దీనిలో భాగంగా ఈ రోజు కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధుల మరియు అధికారుల దిశా నిర్దేశం సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కోడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటి సంతకం ఆరు గ్యారెంటీ పథకాల పై చేయడం సంతోషకరమైన విషయం. ప్రభుత్వం అంటేనే ప్రజలకు జవాబుదారీతనం మా ప్రభుత్వం కూడా ప్రజలందరికీ జవాబుదారీగా ఉంటుంది.అధికారులు అందరూ కూడా బాగా కష్టపడి ఎన్నికలను విజయవంతం చేశారు అదే స్ఫూర్తితో ఈ ప్రజాపాలన విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపైన ఉంది.గ్రామ స్థాయి లో సర్పంచ్ లు వార్డు మెంబర్ లు మున్సిపల్ పరిధిలో చైర్మన్ లు కౌన్సిలర్లు మరియు ఇతర ప్రజాప్రతినిధులు అందరూ కూడా అధికారులతో సమన్వయం తో పని చేసి మన జిల్లా కు మన కొడంగల్ కు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో పాండు, ఏపీఓ రాములు, ఎమ్మార్వో విజయ్ , అన్ని మం డలాల ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

**చిన్నకోడూర్ డిసెంబర్ 27, అక్షిత న్యూస్ :**

ఈ రోజు చిన్నకోడూరు మండలంలోని ఇబ్రహినగర్ గ్రామంలో బీజేపీ నాయకులు వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజల కోసం చేసిన సంక్షేమ పథకాలను మరియు అభివృద్ధి పథకాలను వివరిస్తూ బీజేపీ ప్రజల పక్షాన నిలుస్తుంది అని వివరించారు, మన దేశం ఇంకా అభివృద్ధి సాధించాలి అంటే అది బీజేపీతోనే ప్రధాని నరేంద్ర మోడీ తోనే సాధ్యం అని మాట్లాడారు, అంతరం బీజేపీ నూతన సంవత్సర క్యాలెండర్ ను అందజేశారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిట్ల పర్శరాములు, మండల స్థాయి గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాపాలనకు ఐదు బృందాలు

## 28 నుంచి 6 వరకు...

## గార్లపాటి జ్యోతిలక్ష్మి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలో ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం ప్రతి రోజు 5 బృందాలు 5 గ్రామాల్లో నిర్వహిస్తారని ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, ప్రత్యేక అధికారి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డిలు తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ ఈ నెల 28న తక్కెళ్లపాడు తండాలో మొదటి టీం తహసిల్దార్ ఎన్.హరిబాబు, ఎఇ పిఆర్ ఆదినారాయణలు, కొత్తపేటలో రెండో టీమ్ ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఆర్డబ్లుఎస్ ఎఇ మౌనిక, మూడో టీమ్ ఎంపిఓ వీరారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ రఘు, రుద్రారం, నాలుగో టీమ్ సూపరింటండెంట్ పి. కరుణాకర్ రావు, ఎపిఓ కళావతి కుంటకింది తండా, ఏఇ ఆర్ డబ్లుఎస్, ఏపిఎం శేషయ్య జాలుబాయితండలో నిర్వహిస్తారని వారు తెలిపారు. ఈ నెల 29న మొదటి టీమ్ ఉట్లపల్లీ, రెండో టీమ్ శ్రీనివాస్ నగర్, దుబ్బ తండ, మూడో టీమ్ గూడూరు, నాలుగో టీ మ్ ములకలకాల్వ, ఐదో టీమ్ తక్కెల్లపాడు, ఈ నెల 30న మొదటి టీమ్ తుంగపాదు, రెండో టీమ్ తడకమళ్ళ, మూడో టీమ్ ఆలగడప, నాలుగో టీమ్ ఐలాపురం, ఐదో టీమ్ చింతపల్లి, జనవరి 2న మొదటి టీమ్ యాద్గరుపల్లి, రెండో టీమ్ వెంకటాద్రిపాలెం, మూడో టీమ్ కొత్తగూడెం, నాలుగో టీమ్ రయినిపాలెం, ఐదో టీమ్ గోగువారిగుడెం, జనవరి 3న మొదటి టీమ్ లావుడి తండా, రెండో టీమ్ జంకు తండా, మూడో టీమ్ కిష్టపురం, నాలుగో టీమ్ సుబ్బారెడ్డి గూడెం, ఐదో టీమ్ బి. అన్నారం, 4న మొదటి టీమ్ దొండవారిగుడం, జెత్యతండా, రెండో టీమ్ జప్తివీరప్పగుడెం, మూడో టీమ్ కాల్వపల్లి, కాల్వపల్లి తండ, నాలుగో టీమ్ ఆవంతిపురం, ఐదో టీమ్ చిల్లపురం, 6న మొదటి టీమ్ కుర్యాతండా, రెండో టీమ్ జటావత్ తండా, మూడో టీమ్ లక్ష్మీపురం, నాలుగో టీమ్ హట్య తండా, బొట్యనాయక్ తండా ఐదో టీమ్ భాగ్య గోప సముద్రం తండా గ్రామాల్లో సభ నిర్వహించి 5 గ్యారంటీలపై ప్రజల నుండి దరఖాస్తు స్వీకరిస్తారని తెలిపారు. రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్ తప్పని సరన్నారు. 5 గ్యారంటీలు కోసం దరఖాస్తు చేసుకునే వారు సంబధిత డాక్యుమెంట్స్ ఉండాలని, గృహ జ్యోతి కింద మీటర్ కనెక్షన్ ఉండాలని, రైతు భరోసా కొసం పట్టాదారు పాసుపుస్తకాలు ఉండాలన్నారు.